అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 246 | 17-10-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట

- స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ
- పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన
- హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం
- 50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య
- ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ

2లో

## బీసీ రిజర్వేషన్ల అంశంపై తాము

# వెనక్కి తగ్గేది లేదు



- దేశంలో కుల సర్వేలకు ఆద్యుడు రాహుల్ గాంధీ
- కామారెడ్డి డిక్లరేషన్‌కు తాము కట్టుబడి ఉన్నాం
- బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయ పోరాటం
- కొండా సురేఖ అంశంపై స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్
- 18న బీసీ సంఘాల బంద్‌కు మద్దతు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

అక్టోబర్ 18న బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో తమ పార్టీ వెనక్కి తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు. బంద్ నేపథ్యంలో బీసీ సంఘాల నేతలతో ఆయన గాంధీ భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, దేశంలో కుల సర్వేలకు ఆద్యుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్‌కు తాము కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు.

బీసీ రిజర్వేషన్లపై ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి బీసీ ఈ బంద్‌కు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బంద్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఆయన ఆకాంక్షిం చారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ, బయట మాత్రం అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయని ఆయన విమర్శించారు. రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించిన తర్వాత ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. మంత్రి కొండా సురేఖ వ్యవహా రంపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందిస్తూ, ఆమెతో స్వయంగా మాట్లా డతానని తెలిపారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారమవు తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎక్కడో కమ్యూనికేషన్ గ్యాప్ ఉన్నట్లు కనిపిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.



## ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం

2లో

న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు
సుప్రీంను కోరిన పైలట్ సుమిత్ సభర్వాల్ తండ్రి

## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను

# దర్శించుకున్న మోడీ

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం
- పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు



వార్త 2లో

## మావోయిస్టులకు వరుస

# ఎదురుదెబ్బలు

- ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిన 170మంది మావోలు
- లొంగిన వారిలో వాసుదేవరావు తదితరులు
- ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

2లో..





2లో..

## ట్రంప్‌కు లొంగిపోయిన మోడీ

పదేపదే ప్రశంసలే ఇందుకు నిదర్శనం
ఎక్స్ వేదికగా విపక్షనేత రాహుల్ విమర్శలు



## వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్

2

వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా ?

## మీడియాకు ఎక్కి

# రచ్చ చేయవద్దు

కొండా సురేఖకు మీనాక్షి సున్నిత హెచ్చరిక

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



తెలంగాణ మంత్రి కొండా సురేఖతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో మాట్లాడారు. మీడియా ముందుకు వెళ్లవద్దని కొండా సురేఖకు ఆమె సూచించారు. కూర్చొని మాట్లాడదామని మీనాక్షి నటరాజన్ చెప్పినట్లు సమాచారం. మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంటు కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి రావడంతో గట్టిగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. సురేఖ నివాసంలో ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారన్న సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మంత్రి కుమార్తె సుస్మిత వారిని ప్రశ్నించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో మీనాక్షి నటరాజన్ మాట్లాడినట్లు తెలిసింది.



## సురేఖ ఓఎస్టీ గురించి తెలియదు

తన కుమార్తె ఏం మాట్లాడిందో కూడా తెలియదు
కాంగ్రెస్ నేత కొండా మురళి

## జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై విచారణ

ఇప్పుడు ఇసికి ఆదేశాలు ఇవ్వలేమన్న హైకోర్టు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి


జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై మాజీ మంత్రి కేటీఆర్, జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. పిటిషన్లపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే ఎలక్టోరల్స్‌ను ఈసీ రివిజన్ చేస్తోందని.. ఈ సమయంలో ఎలాంటి డైరెక్షన్ అవసరం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది హైకోర్టు. ఓటు చోరీపై హైకోర్టులో బీఆర్ఎస్ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా.. గురువారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌తో సంబంధంలేని వారు ఓటరు జాబితాలో చేరారని తెలిపారు. బోగస్ ఓట్లపై ఎన్నికల సంఘానికి ఆధారాలు సమర్పించామని వాదనలు వినిపించారు. ఈసీ తరపు లాయర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రిప్రజెంటేషన్‌లపై ఎన్నికల అధికారిని ఆదేశించామని.. నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామని వాదించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్ట్ ధర్మాసనం బోగస్ ఓట్లపై ఈసీకి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ విచారణను ముగించింది.

# శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం

పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు







**శ్రీశైలం, అక్షరకలం ప్రతినిధి**

కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను తిలకించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైలం చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో కర్నూలు చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లారు. ఆలయానికి చేరుకున్న ప్రధానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రధాని మోదీ శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ప్రధానికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనాననంతరం ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. రాజ దర్బార్ గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి శివాజీ విగ్రహం వద్ద నమస్కరించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించారు. ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించు కున్నారు. అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పుష్పాలను సమర్పించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లారు. ఈ కేంద్రం నిర్వహణ బాగుందని ట్రస్టు నిర్వాహకులను ప్రధాని మోదీ అభినందించారు. అక్కడి నుంచి భ్రమరాంబ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సున్నిపెంట వద్ద సుమారు 1500 మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# ట్రంప్‌కు లొంగిపోయిన మోడీ

పదేపదే ప్రశంసలే ఇందుకు నిదర్శనం

ఎక్స్ వేదికగా విపక్షనేత రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలకు ప్రధాని మోడీ లొంగిపోయారని విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని, చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నా, మోడీ నుంచి సమాధానం లేదన్నారు. ఈ బెదిరింపు చర్యల్లో భాగంగానే అమెరికా భారత్‌పై పెద్దఎత్తున సుంకాల్ని విధించిన సంగతి తెలిసిందేనన్నారు. ఈ నేపథ్యంలో భారత్ అమెరికాకు తలొగ్గి రష్యా నుంచి ఆయిల్‌ని కొనుగోలును నిలిపివేస్తున్నట్లు తనకు హామీ ఇచ్చిందని అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రంప్‌కి మోడీ భయపడిపోయారని రాహుల్ ఆరోపించారు. దీనికి తాజా సంఘటనలే తార్కాణమని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయదని ట్రంప్ నిర్ణయానికి మోడీ అనుమతించడం,. భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు ట్రంప్ చేస్తున్నప్పటికీ.. ప్రధాని మోడీ ట్రంప్‌కి పదేపదే అభినందనలు తెలుపుతూ సందేశాలు పంపడం ఏమిటన్నారు. ఆర్థికమంత్రి అమెరికా పర్యటనను రద్దు చేసుకోవడం, ఈజిప్టు షర్మ్ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరుకాకపోవడం,ఆపరేషన్ సింధూర్ సమయంలో ట్రంప్ జోక్యం చేసుకుని యుద్ధాన్ని ఆపానని చెబుతున్నప్పటికీ మోడీ నోరెత్తకపోవడం... ఆ వ్యాఖ్యల్ని విభేదించకపోవడం వంటి చర్యల్ని చూస్తే.. మోడీ ట్రంప్‌కి భయపడిపోయారని తెలుస్తోందని రాహుల్ ఎక్స్ పోస్టులో ప్రధానిని విమర్శించారు.

# బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట

స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ

పాత పద్దతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన

హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం

50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య

ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ఎస్ఎల్‌పీని సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లండని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని ధర్మాసనం హైకోర్టుకు సూచించింది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమ ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని.. మెరిట్స్ ప్రకారం విచారించాలని హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఈ నెల 9న జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 13వ తేదీన పిటిషన్ దాఖలుచేసింది. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 16, 17వ తేదీల్లో ఏదో ఒకరోజు ఈ అంశంపై విచారించాలని మంగళవారం సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ ముందు మెన్షన్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగానే రిజిస్ట్రీ ఈ కేసును గురువారం విచారణ జాబితాలో చేర్చింది. అయితే సుప్రీంకోర్టు దీనిపై విచారణకు నిరాకరించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దనే అభిప్రాయం సరికాదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కులగణన సర్వే జరిగిందని, ప్రభుత్వం ఇంటింటి సర్వే చేసి లెక్క తేల్చిందని సర్వోన్నత న్యాయస్థానంకు వివరించారు. రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని, 3 నెలలు దాటినా బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోలేదని అభిషేక్ సింఘ్వీ వాదించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దన్న తీర్పులు స్పష్టంగా ఉన్నాయని, కృష్ణమూర్తి జడ్జిమెంట్ ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పిందని ప్రతివాది లాయర్ వాదనలు బలంగా వినిపించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి తీసుకునే చర్యలపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. కేబినెట్ భేటీలో ఈ అంశంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి.

# వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్

వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా ?

చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా

చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం

ఇలాంటి వాటిని తొలగించండి..భవిష్యత్‌లో పెట్టకండి

లేదంటే చట్టప్రకారం చర్యలు తప్పవని సిపి సజ్జన్నార్ హెచ్చరిక

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ యూ ట్యూబర్లను ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు. చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని నిలదీశారు. చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి. అంతేకానీ.. ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని హెచ్చరించారు. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది. మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించకున్నా.. భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం అని కూడా హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండని సూచించారు. తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యం, మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడటం కూడా మీ బాధ్యతే అనే విషయం మరిచిపోవద్దని సజ్జనార్ పేర్కొన్నారు.

# మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిన 170మంది మావోలు

లొంగిన వారిలో వాసుదేవరావు తదితరులు

ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

మావోయిస్టులకు వరుసగా భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావోయిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. నిన్న ఛత్తీస్‌గఢ్‌లో 27మంది; మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో 258 మంది లొంగిపోయారన్న అమిత్ షా.. నక్సలిజంపై పోరులో ఇదో పెద్ద విజయమన్నారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని.. ఇంకా తుపాకీతో ఉద్యమం కొనసాగించాలను కొనేవారు భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తిపొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం జాడ ఉందని.. దీన్ని భద్రతా దళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో భాజపా సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1785మందిని అరెస్టు చేశారని తెలిపారు. 477 మందిని భద్రతాదళాలు నిర్మూలించాయని తెలిపారు. లొంగిపోయిన వారిలో సతీష్ అలియాస్ టి. వాసుదేవరావు సహా 10 మంది సీనియర్ మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. లొంగిపోయిన వారి జాబితాలో రాణిత, భాస్కర్, నీలా అలియాస్ నందే, దీపక్ పాలో సహా పలువురు ఉన్నారు. వీరిలో వాసుదేవరావు తలపై రూ.కోటి రివార్డు ఉండగా.. మరికొందరిపై లక్షల్లో రివార్డులు ఉన్నట్లు తెలుస్తోంది.

# సురేఖ ఓఎస్టీ గురించి తెలియదు

తన కుమార్తె ఏం మాట్లాడిందో కూడా తెలియదు

కాంగ్రెస్ నేత కొండా మురళి

**హనుమకొండ, అక్షరకలం ప్రతినిధి**

మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ విషయం తనకేమీ తెలియదని ఆమె భర్త, కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. తన కుమార్తె సుస్మిత హైదరాబాద్‌లో ఏం మాట్లాడిందో తెలియదన్నారు. స్మార్ట్ ఫోన్ చూడటం తనకు రాదని చెప్పారు. సిమెంట్ కంపెనీ యాజమాన్యాలను సుమంత్ బెదిరించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను ఓఎస్డీ బాధ్యతల నుంచి ప్రభుత్వం తొలగించిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో బుధవారం రాత్రి హైదరాబాద్‌లో మంత్రి కొండా సురేఖ ఇంటి వద్దకు సుమంత్ కోసం పోలీసులు రావడం.. మంత్రి కుమార్తె సుస్మిత అడ్డుకోవడం తదితర పరిణామాల నేపథ్యంలో హనుమకొండలో కొండా మురళి మీడియాతో మాట్లాడారు. నా కుమార్తె, అల్లుడు లండన్‌లో ఉన్నారు.. అక్కడ వ్యాపారం చేస్తున్నారు. నా బిడ్డకు పదవి ఏమీ లేదు.. ఆమె ఏ పార్టీలోనూ లేదు. మంత్రి ఛాంబర్‌కు ఇప్పటివరకు నేను వెళ్లలేదు. భద్రతా కారణాల వల్ల వేర్వేరు కార్లలో నేను, సురేఖ వెళ్తాం. సీఎం రేవంత్‌రెడ్డి నాకు ఎమ్మెల్సీ ఇస్తామన్నారు.. ఇస్తారు. ఆయన సీఎం కావాలని కోరుకున్న వారిలో నేనూ ఒకడిని. సీఎం, మంత్రి పొంగులేటి మా ఇంటికి వచ్చారు.. నన్నెందుకు టార్గెట్ చేస్తారని కొండా మురళి వ్యాఖ్యానించారు.

# ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం

న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు

సుప్రీంను కోరిన పైలట్ సుమిత్ సభర్వాల్ తండ్రి

**న్యూఢిల్లీ,**

ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదం ఘటనలో 260 మంది మృతి చెందారు. ప్రధాన పైలట్ కెప్టెన్ సుమిత్ సభర్వాల్, కో-పైలట్ క్లైవ్ కుందర్ కూడా మరణించిన వారిలో ఉన్నారు. తాజాగా ఈ కేసులో న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు కోరుతూ.. సుమిత్ సభర్వాల్ తండ్రి పుష్కరాజ్ సభర్వాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. భారత పైలట్ల సమాఖ్య సైతం ఈమేరకు పిటిషన్ దాఖలు చేసింది. పైలట్‌గా సభర్వాల్‌కు విస్తృత అనుభవం ఉందని, 30 ఏళ్ల కెరీర్‌లో ఒక్క మచ్చ కూడా లేదని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు విశ్రాంత జడ్జి నేతృత్వంలో.. స్వతంత్ర నిపుణుల కమిటీతో న్యాయ పర్యవేక్షణలో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే కూలిపోయింది. ఈ ప్రమాదంపై ఏఏఐబీ జులైలో తన ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. రెండు ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవడంవల్లే విమానం కూలిపోయిందని పేర్కొంది. ఇంధన సరఫరాను ఎందుకు ఆపావని ఒక పైలట్ ప్రశ్నించగా.. తాను ఆపలేదని మరో పైలట్ సమాధానమివ్వడం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో నమోదైందని తెలిపింది. ఇదికాస్త పైలట్ల లోపం ఉందనే ఊహాగానాలకు దారితీసింది. ఈ నివేదికను పైలట్ సంఘాలు తీవ్రంగా విమర్శించాయి. పైలట్లపై నిందలు దురదృష్ట కరమని సుప్రీం కోర్టు సైతం వ్యాఖ్యానించింది. ఇప్పుడు దర్యాప్తుపై పైలట్ తండ్రి సుప్రీం గడప తొక్కారు. ఎయిరిండియా విమాన ప్రమాదంపై ప్రాథమిక దర్యాప్తు లోపభూయిష్టంగా ఉందని పిటిషనర్లు విమర్శించారు. దర్యాప్తు బృందం ప్రధానంగా పైలట్లపైనే దృష్టి సారించిందని ఆరోపించారు. ఈ విషాదానికి దారితీసిన సాంకేతిక, విధానపరమైన అంశాలను పరిశీలించడంలో విఫలమైందన్నారు. నివేదికలోని ఎంపిక చేసిన భాగాలను బహిర్గతం చేయడం ద్వారా వాస్తవాలను తప్పుదోవ పట్టించడం.. ముఖ్యంగా పైలట్లను లక్ష్యంగా చేసుకోవడం వంటివి అసలైన కారణాలను గుర్తించడాన్ని కష్టతరం చేస్తాయని పిటిషనర్లు పేర్కొన్నారు. 'విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో' నియంత్రణలోని దర్యాప్తు బృందం కూర్పునూ ప్రశ్నించారు. ఇందులో డీజీసీఏ, విమానయాన అధికారులే ఉన్నారని చెప్పారు. ఏ వ్యక్తి కూడా తన సొంత కేసులో న్యాయమూర్తిగా ఉండకూడదనే సహజ న్యాయ సూత్రాన్ని ఇది ఉల్లంఘిస్తోందన్నారు.

# స్కూలుకు కోటి విరాళం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే బిగాల

**నిజామాబాద్,**

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. కోటి విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం ఆయన తన సోదరుడు బిగాల మహేశ్‌తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి వచ్చి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డికి కోటి రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ పాల్గొన్నారు.


# రష్యా నుంచి ఇక భారత్ చమురు కొనదు

### మోడీ నాతో చెప్పి..హామీ కూడా ఇచ్చారు

### మరోమారు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

**వాషింగ్టన్,**

రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయదని.. ఈమేరకు ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి రష్యాను ఒంటరిని




చేయడంలో ఇదొక కీలక అడుగని అభివర్ణించారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. రష్యా నుంచి భారత్ చమురును దిగుమతి చేసుకోవడంపై ప్రధాని మోదీ వద్ద తాను ఆందోళన వ్యక్తం చేశానని ట్రంప్ చెప్పారు. మాస్కో నుంచి భారత్ చమురు కొనడం వల్ల ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించేందుకు పుతిన్ ఆ నిధులు ఉపయోగిస్తున్నారని అమెరికా భావిస్తున్నదని తెలిపారు. ఈ కొనుగోళ్లపై తాను సంతోషంగా లేనని చెప్పాను. ఈ సందర్భంగా ఇక నుంచి రష్యా నుంచి చమురు కొనుగోలు చేయమని ప్రధాని మోదీ ఈరోజు తనకు హామీ ఇచ్చారని. ఇదొక కీలక ముందడుగు అని చెప్పారు. చైనా కూడా రష్యా ఆయిల్‌ను కొనకుండా చేస్తానని, ఇక అదే మిగిలి ఉందని తెలిపారు. భారత్, చైనా.. అమెరికాతో కలిసి వస్తే పుతిన్ చేస్తున్న యుద్ధానికి చెక్ పెట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంధన విధానంపై భారత్, అమెరికాల మధ్య ఘర్షణ ఉన్నప్పటికీ యూఎస్‌కు భారత్ సన్నిహిత భాగస్వామి అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ తనకు స్నేహితుడని, తమ మధ్య గొప్ప అనుబంధం ఉందని చెప్పొకొచ్చారు. నేను చాలా ఏండ్లుగా భారత్‌ను గమనిస్తున్నానని, అది అద్భుతమైన దేశమని చెప్పారు. గతంలో ప్రతి ఏడాది కొత్త నాయకుడు వచ్చేవారు. కొందరు కొన్ని నెలలకే మారిపోయేవారన్నారు. కానీ ఇప్పుడు తన మిత్రుడు చాలా కాలంగా అక్కడ అధికారంలో కొనసాగుతున్నారని వెల్లడించారు. మోదీ నాయకత్వంలో రాజకీయంగా స్థిరత్వం సాధించిందని వ్యాఖ్యానించారు. ఇదిలాఉండగా భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. యుద్ధం ఆపకపోతే 200శాతం టారిఫ్‌లు విధిస్తానని ఈ దేశాలను తాను హెచ్చరించానని అన్నారు. వాణిజ్యంతోనే తాను భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించానని తెలిపారు. ఓ డిన్నర్ ఈవెంట్‌లో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భారత్‌కు కొత్తగా నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్ గురించి ఆయన ప్రస్తావించారు. 'గోర్ గొప్పగా పనిచేస్తున్నారు. ఆయన భారత్‌లో అమెరికాకు మంచి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

# పాక్‌తో చెలిమి కోసం ట్రంప్ ఆరాటం

### భారత్‌లో సంబంధాలు దెబ్బతీసుకుంటున్నారు

### అమెరికా మాజీ రాయబారి రహమ్ ఇమాన్యుయేల్ వ్యాఖ్యలు

**వాషింగ్టన్,**

పాక్‌తో చెలిమి కోసమే ట్రంప్ ఆరాటం అని, అందుకు భారత్‌తో చెలిమిని వదులుకుంటున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆ దేశ మాజీ రాయబారి ఒకరు సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ సొమ్ము కోసం ట్రంప్ అహంభావంతో వ్యవహరిస్తున్నారన్నారు. అందుకోసం భారత్-అమెరికా సంబంధాలను కూడా చెడగొట్టారని ఆరోపించారు. జపాన్‌కు అమెరికా మాజీ రాయబారి రహమ్ ఇమాన్యుయేల్ ఓ ఇంటర్వ్యూలో



మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనాను ఎదుర్కోవడంలో అగ్రరాజ్యానికి భారత్ అత్యంత కీలకమైన భాగస్వామి. ఆ విషయాన్ని గుర్తించకుండా అధ్యక్షుడు ట్రంప్ అహం చూపిస్తున్నారు. 40ఏళ్ల వ్యూహాత్మక ప్రణాళికను, దౌత్య సంబంధాలను ఆయన వదులు కుంటున్నారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ చేసింది తానేనంటూ ట్రంప్ చేసిన వాదనను భారత ప్రధాని మోదీ అంగీకరించడం లేదు. ఇక, పాక్ నుంచి ట్రంప్ కుమారుడికి భారీ మొత్తంలో డబ్బు అందుతోంది. ఈ కారణాల వల్లే భారత్-అమెరికా సంబంధాలను ట్రంప్ చెడగొడుతున్నారు. ట్రంప్ చేసిన ఈ భారీ తప్పిదాన్ని చైనా తమకు అనుకూలంగా మార్చుకుంటోందని ఇమాన్యుయేల్ ఆరోపించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్‌తో, అమెరికా వ్యాపారవేత్త జాక్ విట్కాఫ్ మధ్య బిజినెస్ డీల్ జరిగింది. విట్కాఫ్ కంపెనీలో ట్రంప్ కుమారుడు జూనియర్ ట్రంప్, అల్లుడు జేర్డ్ కుష్నర్ వాటాదారులుగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దీన్ని ఉద్దేశిస్తూనే ఇమాన్యుయేల్.. ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ఇమాన్యుయేల్ గతంలో ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేశారు.

# కల్తీ మద్యం కేసులో ప్రభుత్వం సీరియస్

### జగన్ నేరస్థులను ప్రోత్సహించడంతోనే ఈ కేసు

### మండిపడ్డ టిడిపి నేత బుద్దా వెంకన్న

**విజయవాడ,**



నకిలీ మద్యంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ సాగుతోందని టీడీపీ నేత బుద్దా వెంకన్న అన్నారు. నకిలీ మద్యం కేసులో ఉన్నవారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జోగి జోగి కలిస్తే బూడిద రాలినట్లు జగన్, జోగి రమేష్ కలిస్తే బూడిద రాలుతుందని తేలి పోయిందని వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లల్లో జగన్ అవినీతిని, హత్యలు చేసిన వారిని ప్రోత్సహించారని.. అదే చంద్రబాబు అయితే వెంటనే వారిపై చర్యలు తీసుకున్నారని అన్నారు. జోగి రమేష్ కీలక పాత్ర ఉందని జనార్ధన్ స్వయంగా ప్రకటించారని.. తప్పు చేసి దొరికిపోయి కూడా జోగి రమేష్ సిగ్గు లేకుండా వాగుతున్నారని మండిపడ్డారు. కల్తీ మద్యంతో సంబంధం లేని చంద్రబాబు ఎందుకు ప్రమాణం చేయాలని ప్రశ్నించారు. 'జోగి రమేష్, జనార్ధన్ స్నేహితులం అని చెప్పలేదా. మీ ఇద్దరి మధ్య వాట్సప్ చాటింగ్, ఫేస్ టైమ్ కాల్స్ మాట్లాడింది వాస్తవం కాదా, నువ్వు ఏ తప్పు చేయకపోతే సిట్ ముందుకు వెళ్లు. నీ దగ్గర ఉన్న ఆధారాలు ఇచ్చి సచ్చీలత నిరూపించుకో' అంటూ సవాల్ విసిరారు. జగన్ అవినీతి గురించి లోకమంతా తెలుసన్నారు. ఆయన మద్యం కుంభకోణం వల్ల 12 మంది జైలుకు వెళ్లారని.. ఇప్పుడు నకిలీ మద్యం విషయంలో జోగి రమేష్ అడ్డంగా దొరికిపోయారని అన్నారు. ఇంత జరుగుతున్నా జగన్ నిద్ర పోతున్నాడా... జోగి రమేష్‌ను ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. కొడాలి నానీ, పేర్ని నాని, దేవినేని అవినాష్, వెల్లంపల్లి, వల్లభనేని వంశీ వీరంతా గత ప్రభుత్వంలో నోటికొచ్చినట్లు వాగారని.. మహిళలని కూడా చూడకుండా దూషించారని బుద్దా వెంకన్న మండిపడ్డారు.

# స్వీట్ షాపులపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

### దీపావళి కోసం నాసిరకం స్వీట్లు గుర్తింపు

**హైదరాబాద్,**

దీపావళి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంలో స్వీట్ షాపులపై జీహెచ్ఎంసీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నగరంలోని 43 స్వీట్ షాప్స్ లో 3 రోజుల పాటు అధికారులు ఫుడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. గడువు ముగిసిన పదార్థాలు స్వీట్ల తయారీలో వాడుతున్నట్లు గుర్తించారు. స్వీట్ షాప్ లో అమ్మే వస్తువులకు ఎలాంటి లేబెల్, ఎక్స్ పైరీ డేట్ లేదని అధికారులు తెలిపారు. మిఠాయిలల్లో ప్రమాదకరమైన సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడుతున్నట్లు నిర్ధారించారు. వంటశాలలు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. దీపావళి గిరాకీ ఎక్కువగా వస్తుందని నాసిరకంగా టన్నుల కొద్దీ స్వీట్స్ తయారు చేస్తుండటంతో ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు హెచ్చరించారు. నిబంధనలు పాటించని స్వీట్ షాప్స్ కి నోటీసులు, భారీ పెనాల్టీలు విధించినట్లు తెలిపారు.

బెయిల్ షరతులు ఉల్లంఘించిన జగన్

# విదేశీ పర్యటన అనుమతిని రద్దు చేయాలని సిబిఐ మెమో

**హైదరాబాద్,**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ విదేశీ పర్యటనపై కోర్టును సీబీఐ ఆశ్రయించింది. విదేశీ పర్యటనకు వెళ్లిన జగన్ తన సొంత సెల్ నెంబర్‌కు బదులు.. మరో నెంబర్ ఇచ్చారంటూ కోర్టులో దాఖలు చేసిన మెమోలో సీబీఐ స్పష్టం చేసింది. ఆయన బెయిల్ షరతులు ఉల్లంఘించారని ఆరోపించింది. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పర్యటనకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని కోర్టుకు సీబీఐ విజ్ఞప్తి చేసింది. అందుకు కౌంటర్ దాఖలు చేయాలని జగన్ తరఫు న్యాయవాదికి సీబీఐ కోర్టు ఆదేశించింది. ఈ కౌంటర్‌పై సీబీఐ కోర్టు ఈ రోజు అంటే.. గురువారం విచారణ చేపట్టనుంది. అక్టోబర్ 1 నుంచి 30వ తేదీ మధ్య.. 15 రోజుల పాటు ఐరోపా పర్యటనకు వెళ్తున్నాననీ.. అందుకు అనుమతించాలంట సీబీఐ కోర్టులో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశాలకు వెళ్లే ముందు తన ఫోన్ నెంబర్, ఈమెయిల్ ఐడీ సహా పర్యటన వివరాలను సమర్పించాలని షరతులు విధిస్తూ సీబీఐ కోర్టు అనుమతి మంజూరు చేసింది. అయితే కోర్టుకు వైఎస్ జగన్ ఇచ్చిన ఫోన్ నెంబర్ ఆయనది కాదని సీబీఐ పరిశీలనలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో బెయిల్ షరతులను వైఎస్ జగన్ ఉల్లంఘించిన అంశాన్ని కోర్టు దృష్టికి సీబీఐ తీసుకు వెళ్లింది. వేరే నెంబర్ కోర్టుకు సమర్పించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో వైఎస్ జగన్ విదేశీ పర్యటనను రద్దు చేయాలంటూ హైదరాబాద్‌లోని సీబీఐ ప్రధాన కోర్టులో మెమో దాఖలు చేసింది. ఈ మెమోపై ఇటీవల న్యాయమూర్తి విచారణ చేపట్టారు. అందులో భాగంగా జగన్ తరఫు న్యాయవాదికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ కౌంటర్‌పై ఈ రోజు విచారణ జరగనుంది.

# కర్నూలు జిల్లాలో ప్రధాని మోడీ పర్యటన

### ముందస్తుగా లెఫ్ట్ నేతలు పలువురి గృహనిర్బంధం

### విద్యార్థి సుగాలి ప్రీతి తల్లికి తప్పని నిర్బంధం

**కర్నూలు,**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జిల్లాలో పర్యస్తున్న నేపథ్యంలో పోలీసులు వామపక్ష నాయకుల పై ప్రజాసంఘాల నాయకులపై నిర్బంధాన్ని ప్రయోగించారు. గురువారం తెల్లవారుజామునే 4:30 గంటలకే వామపక్ష నాయకుల ఇళ్లను పోలీసులు ముట్టడించి గృహనిర్బంధం చేశారు. ఈ మేరకు సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి డి గౌసుదేశాయిని వన్ టౌన్ లోని ఆయన నివాస గృహ ప్రాంగణంలో నిర్బంధించారు. సిపిఐ జిల్లా నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సిపిఎం ఓల్డ్ టౌన్ నగర కార్యదర్శి ఎం రాజశేఖర్, జిల్లా నాయకులు అలివేలు, సిఐటియు నాయకులు ప్రభాకర్ సాయిబాబా, షరీఫ్, కాజా, సిపిఐ నగర సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సోమన్న, దళిత విద్యార్థి సంఘాల నాయకులు మాల వెంకటేష్, ఓబులేసులను అరెస్టు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జిల్లా పర్యటనను నిరసిస్తూ గో బ్యాక్ మోడీ అంటూ సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని సిపిఐ నాయకులు కార్యకర్తలు చేపట్టారు. ఈ మేరకు త్రీటౌన్ పోలీసులు నిరసనకారులను దౌర్జన్యంగా అరెస్టు చేసి మూడో పట్టణం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సిపిఐ కార్యకర్తలు స్టేషన్‌కు చేరుకొని అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని బైఠాయించి నినాదాలు చేశారు. ఇకపోతే విద్యార్థిని సుగాలి ప్రీతి అనుమానాస్పద మతి కేసులో న్యాయం చేయాలంటూ పోరాడుతున్న ఆమె తల్లి సుగాలి పార్వతిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సుగాలి పార్వతి ప్రధానిని కలుసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించాలని భావించారు. అయితే పలు భద్రతా కారణాలు చూపుతూ, ఆమెను ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆమెతో పాటు సుగాలి ప్రీతి కుటుంబ సభ్యులందరినీ పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు.

# రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### కారును ట్రక్కు ఢీకొనడంతో మంటలు

### మంటల్లో నలుగురు సజీవ దహనం

**జయపుర,**

రాజస్థాన్‌లో బార్మర్ జిల్లాలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్కార్పియో కారు ఓ ట్రక్కు ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి.. కారులో ఉన్న నలుగురు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనలో మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. అతన్ని స్థానికులు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడమలానీ తహసీల్‌లోని డాబర్ గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు పని నిమిత్తం సింధారీకి వెళ్లారు. పని ముగించుకుని అర్ధరాత్రి దాటాక తమ స్కార్పియో వాహనంలో ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. వారి గమ్యస్థానానికి ఇంకా 30 కిలోమీటర్ల దూరంలో ఉండగా, సింధారీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సదా గ్రామ సమీపంలో మెగా హైవేపై ఎదురుగా వస్తున్న ఓ ట్రైలర్‌ను వారి కారు బలంగా ఢకొ?ట్టింది. ప్రమాదం జరిగిన తీరు ఎంత తీవ్రంగా ఉందంటే, ఢకొ?న్న వెంటనే కారులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో లోపల ఉన్నవారు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయింది. ఈ ఘటనలో మోహన్ సింగ్ (35), శంభు సింగ్ (20), పంచారామ్ (22), ప్రకాశ్ (28) అనే నలుగురు యువకులు తీవ్రమైన గాయాలతో అక్కడికక్కడే మంటల్లో కాలిపోయి మరణించారు. కారు నడుపుతున్న దిలీప్ సింగ్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడికి తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# రైల్లో ప్రయాణికురాలిపై అత్యాచారం

### దుండగుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**గుంటూరు,**

రైల్లో ప్రయాణికురాలిపై అత్యాచారం చేసిన నిందితుడిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. రెండు రోజుల క్రితం గుంటూరు స్టేషన్‌కు చేరుకున్న సంత్రగాచి స్పెషల్ రైలులోని మహిళా బోగీలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. సీసీ కెమెరాల సాయంతో నిందితుడిని గుర్తించారు. తెనాలి స్టేషన్‌లో గుంటూరు రైల్వే పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. ఓ మహిళ సోమవారం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో సంత్రగాచి స్పెషల్ రైలు మహిళా బోగీలో ఎక్కారు. గుంటూరు వచ్చేసరికి ఆ భోగీలో ప్రయాణికులు ఎవరూ లేరు. ఆమె మాత్రమే మిగిలారు. రన్నింగ్ ట్రైన్‌లో మహిళ భోగికి ప్రవేశించాడు. కొద్దిసేపటికే తలుపు మూసివేసి ఆమెను కత్తితో బెదిరించాడు. ఆమె వద్ద ఉన్న రూ.5,600, సెల్‌ఫోన్, హ్యాండ్‌బ్యాగును లాక్కొని దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. పెదకూరపాడులో ఫలకనామ ఎక్స్‌ప్రెస్ క్రాసింగ్ కోసం రైలును నిలిపివేశారు. అదే అదునుగా పెదకూరపాడు రైల్వే స్టేషన్ దిగి పారిపోయాడు. మంగళవారం రైలు చర్లపల్లి స్టేషన్‌కు చేరుకున్న అనంతరం బాధితురాలు సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నడికుడి జీఆర్పీ పోలీసులకు బదిలీ చేశారు దీంతో రంగంలోకి దగిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడుని పట్టుకున్నారు.

# కులగణన సర్వేకు నారాయణమూర్తి దంపతులు దూరం

**బెంగళూరు,**

కర్ణాటక ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వేకు దూరంగా ఉండాలని, అందులో తాము పాల్గొనబోమని ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు స్పష్టం చేసినట్లు సమాచారం. సర్వేలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లి సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. అయితే, ఈ సర్వే లో తాము పాల్గొనబోమని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి దంపతులు చెప్పినట్లు తెలుస్తోంది. తాము వెనకబడిన వర్గానికి చెందిన వ్యక్తులం కాదని వారు అధికారులతో తెలిపినట్లు సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. సామాజిక, ఆర్థిక గణనలో భాగంగా బెంగళూరులోని జయానగర్‌లోని నారాయణమూర్తి నివాసానికి ఇటీవల సిబ్బంది వెళ్లారు. అయితే తమ వివరాలు చెప్పేందుకు నారాయణమూర్తి, ఆయన సతీమణి, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి నిరాకరించినట్లు తెలుస్తోంది. మా నివాసంలో ఎలాంటి సర్వే నిర్వహించొద్దు. మేం వెనకబడిన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులం కాదు. అందువల్ల ఈ సర్వేలో పాల్గొనాల్సిన అవసరం లేదని వారు చెప్పారని తెలుస్తోంది. ఇదే విషయాన్ని వారు సర్వే పత్రంపై రాసి సంతకాలు చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తమ ఇంట్లో ఈ సర్వే చేయడం వల్ల ప్రభుత్వానికి ఏ ఉపయోగం ఉండబోదని పేర్కొంటూ నారాయణమూర్తి దంపతులు స్వీయ ధ్రువీకరణ పత్రాలను కూడా సమర్పించినట్లు సమాచారం. కాగా.. ఈ పరిణామాలపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. సర్వేలో పాల్గొనాలని తాము ఎవరినీ బలవంతం చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇది పూర్తిగా స్వచ్ఛందంగా చేపడుతున్న గణన అని స్పష్టంచేశారు. సెప్టెంబరు 22 నుంచి రాష్ట్రంలో ఈ సర్వే జరుగుతోంది. దీని కింద రాష్ట్ర జనాభాకు సంబంధించి సామాజిక, ఆర్థిక, విద్య, కుల వివరాలను సేకరించనున్నారు. ఇందుకోసం మొత్తంగా 60 ప్రశ్నలను రూపొందించారు. ఈ గణన కోసం రూ.420 కోట్ల వరకు ఖర్చు పెట్టనున్నట్లు అంచనాలున్నాయి. ఈ సర్వేపై కర్ణాటకలో పెద్దఎత్తున వ్యతిరేకతలు వచ్చాయి. హైకోర్టులోనూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# అఫ్ఘాన్‌కు స్నేహహస్తంలో దౌత్యనీతి

ప్రపంచం చాలా విస్తృతం అయిన ప్రాంతం. ఎవరితో అయినా మంచిగా ఉండడమే అవసరం. దౌత్యనీతి కూడా అంతే. ఫలానా వారి కూటమిలో ఉన్నాం కనుక ఇతరులతో సంబంధ బాధవ్యాలు వద్దనుకునే రోజులు కావివి. ఎవరితో అయినా అంటే పొరుగుదేశాలతో సత్సంబంధాలు నెరపాల్సిందే. అఫ్గనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఆ దేశ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీ ఇటీవల భారత్ రావడం, ఆ దేశం కూడా సత్సంబంధాలు కోరుకోవడానికి సూచికగా చూడాలి. మనం ఇరుగుపొరుగుతో మంచిగా ఉండాలని చూడడంలో తప్పులేదు. పాక్‌తో కూడా స్నేహహస్తం చాచినా అందిపుచ్చుకోలేని దౌర్భాగ్యం పాక్ పాలకులది. వారు భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న క్రమంలో ఇటీవల ఆపరేషన్ సిందూర్ తో గట్టిగా బుద్ది చెప్పాం. అయినా దాని గుణం మారడం లేదు. ముఖ్యంగా తాలిబన్లకు పాక్‌తో గొడవులు ఉన్నాయి. మనతో ఎలాంటి గొడవు లేవు. ఈ క్రమంలో మనతో బంధం పటిష్టం చేసుకోవాలని, మన సాయం పొందాలని అఫ్గనిస్తాన్ కోరుకుంటోంది. దీనిని అంగీకరించడం ద్వారా పాక్‌కు చెక్ పెట్టే అవకాశం వచ్చింది. అఫ్గాన్‌తో స్నేహం వల్ల ప్రయోజనాలే తప్ప నష్టం లేదని విదేశాంగ నిపుణులు కూడా చెబుతు న్నారు. ఇదో రకంగా వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. అలాగే చైనా, అమెరికాలకు చెక్ పెట్టే అవకాశం కూడా ఉంది. నిజానికి ఏ దేశ దౌత్య నీతి అయినా దాని సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. అన్ని దేశాలూ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటాయి. రష్యాతో చమురు బేరంపై అమెరికా కక్షకట్టినా మనం పెద్దగా పట్టించుకోలేదు. సుంకాలు విధించినా మనం బెదరలేదు. ఇప్పుడు అమెరికాకు మెల్లగా తెలిసి వస్తోంది. భారత్ పవర్ ఏమిటో ట్రంప్ రుచి చూస్తున్నారు. ఈ క్రమంలో తాలిబాన్లతో చిగురిస్తున్న భారత మైత్రి కూడా అంతే. మనతో స్నేహం కోసం వచ్చిన వారిని కాదనలేం. అలాగే తాలిబన్ ప్రభుత్వాన్ని ఇప్పటికీ గుర్తించలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఇదొక ఆసక్తికరమైన పరిణామంగానే చూడాలి. దీనిని కొందరు రాజకీయం చేస్తూ...తాలిబన్లతో జతకట్టడమేంటని విమర్శలు చేస్తున్నారు. ఇది వారి సంకుచిత ఆలోచనలను సూచిస్తుంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇలా వ్యవహరించడమేంటని దేశంలోని కొందరికి సహజంగా అశ్చర్యం కలిగించవచ్చు. కానీ విదేశాంగ విధానంలో ఇదో గొప్ప ముందడుగుగా చూడాలి. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబాన్లకు పాలానుభవం తక్కువ. మతఛాందసమే వారి ఎజెండా. అయితే దేశంలో ఇది సాగినా ప్రపంచంలో సాగదు. అందుకే వారు కూడా చెలిమి కోసం పరితపిస్తున్నారు. ఈ కారణంగానే వారు పాక్‌తో వైరం కారణంగా భారత్‌కు చేరువవుతున్నారు. అఫ్ఘానిస్తాన్ తాలిబాన్ల ప్రభుత్వాన్ని రష్యా మినహా భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఏవీ ఇప్పటి వరకు గుర్తించలేదు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీని మోదీ సర్కారు స్వాగతించడం మారుతోన్న దౌత్య సమీకరణాలకు సంకేతంగా చూడాలి. తాలిబాన్లు అనేవారిని సోవియట్ రష్టయాకు వ్యతిరేకంగా పాక్,అ అమెరికా, ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలు పెంచి పోషించాయి. అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ సేనలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలన్నీ కలిసికట్టుగా పాక్ సహకారంతో తాలిబాన్లను రూపొందించారు. వీరంతా తిరుగుబాటు చేసి ఆనాటి దేశ అధ్యక్షుడు నజీబుల్లాను పదవీచ్యుతిడిని చేసి ఉరితీసి చంపారు. తాలిబాన్లకు వ్యతిరేకంగా పోరాడిన అహ్మద్ షా మసూద్‌కు భారత్ అన్ని విధాలుగా సహాయమందించింది. తాలిబాన్ల మొదటి ప్రభుత్వం 1996-2001లో అఫ్ఘానిస్తాన్‌లో పాకిస్థాన్‌కు ఆడింది ఆటగా సాగింది. ఆ తర్వాత అమెరికా, నాటో దేశాల చేతుల్లో కీలు బొమ్మలు అయిన పాలకులు 2021 వరకు అఫ్ఘానిస్తాన్‌ను పరిపాలించినా తాలిబాన్లను నిర్మూలించలేకపోయారు. అమెరికా నిష్క్రమణ అనంతరం 2021లో అఫ్ఘానిస్తాన్‌లో మళ్లీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబాన్లు ఈ సారి పాక్ పాలకుల కనుసన్నలలో కాకుండా స్వతంత్రంగా బాహ్య ప్రపంచం వైపు చూడడం మొదలుపెట్టారు. పాకిస్థాన్‌తో విబేధిస్తూ తమ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్య మివ్వడం ప్రారంభించారు. దీనికితోడు వారి సరిహద్దు సమస్య తీవ్రంగా ఉంది. ఫక్తూన్ ప్రాంతం తమదని వారు బ్రిటిష్ కాలం నుంచే పోరాడుతున్నారు. ఓ రకంగా బ్రిటిష్ గీసిన సరిహద్దును అఫ్గాన్లు ఎప్పుడూ సమర్థించడం లేదు. అంగీకరించడం లేదు. దాయాది దేశానికి ఊపిరాడనివ్వకుండా



చేస్తోన్న తాలిబాన్లతో భారత్ వ్యూహాత్మక స్నేహం మన దేశ ప్రయోజనాలు లక్ష్యంగా ఉన్ననడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్‌కు చెప్పుకోదగ్గ ఈ దౌత్య విజయం డోనాల్డ్ ట్రంప్ చేసిన గాయాల తర్వాత ఒక ఉపశమనంగా చూడాలి. గతంలో పాకిస్థాన్ చెప్పినట్లుగా తాలిబాన్ల అధినాయకుడు ముల్లా ఉమర్ నడువగా ఇప్పుడు అతని కుమారుడు, ప్రస్తుత రక్షణమంత్రి ముల్లా యాఖూబ్ మాత్రం భిన్నంగా నడుచుకుంటున్నాడు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కావడం పాకిస్తాన్‌ను కలవరపరిచిందనే చెప్పాలి. ఓవైపు అంతర్గత దాడులు, వేర్పాటు వాదలు విజృంభణ వంటి సమస్యలు ఎదుర్కొంటున్న పాక్ ఈ పరిణామాన్ని ఊహించలేదు. అమెరికాతో జతకట్టిన సంబరంలో భారత్‌కు పక్కలో బల్లెంగా మారాలని కలలు కంటున్న తరుణంలో ఇది ఓ కొత్త తలనొప్పి అని చెప్పక తప్పదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడిని పాకిస్థాన్ పేరు ప్రస్తావిస్తూ అఫ్ఘానిస్తాన్ మాత్రం నిర్ద్వంద్వంగా ఖండించింది. ఇది మాములు విషయం కాదు. భారత దౌత్యనీతికి విజయం. మొత్తంగా మనకు వ్యతిరేకంగా అమెరికా పాక్‌ను దువ్వడం, అఫ్గాన్ మనకు చేరువ కావడం అన్నది ప్రపంచంలో మారుతున్న సమీకరణాల కు సంకేతంగా చూడాలి. ఇందులో దేశ ప్రయోజనాలే తప్ప మరోటి ఎంతమాత్రం లేదు. అఫ్గాన్ ద్వారా మనం లబ్ది పొందే అవకాశం దక్కడంతో పాటు, పాక్‌కు చెక్ పెట్టేందుకు మరింత బలం చేకూరిందనే చెప్పాలి.

## గల్లంతైన యువకుని శవం లభ్యం...



**కొల్చారం, అక్టోబర్ 16 (అక్షర కలం):-**

గత మూడు రోజుల క్రితం కొల్చారం మండలం చిన్న ఘనపూర్ శివారులోని ఘనపూర్ ఆనకట్ట దిగువ భాగంలో మంజీరా నదిలో గల్లంతైన యువకుడి మృతదేహం గురువారం లభించింది. మూడు రోజుల క్రితం అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కన్నెబోయిన సురేష్ (23) ఘనపూర్ ప్రాజెక్టు దిగువ భాగంలో చేపల వేటకు వెళ్లి కాలుజారి మంజీరా నదిలో పడి గల్లంతయ్యాడు. గత మూడు రోజుల నుంచి సురేష్ మృతదేహం కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందం గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం మధ్యాహ్నం ప్రాజెక్టు దిగువ భాగంలోని తుమ్మల బొడ్డే ప్రాంతంలో సురేష్ మృతదేహం లభించింది. మృతుని తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై మమ్మద్ మోహినుద్దీన్ కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ఈ ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుటకు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.




**సూర్యాపేట అక్టోబర్ 16 అక్షర కలం ప్రతినిధి :**

గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు ఎండివోలు, ఏపీఎంలు, సీఈఓ లతో 2025- 26 ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ పై వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా మండలాలలో ధాన్యం సేకరణకు చేసిన ఏర్పాట్లపై తాసిల్దార్లను, ఎంపీడీవోలను, ఆర్డీవో లను అడిగి తెలుసుకున్నారు. రెండు మూడు రోజులలో అన్ని మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని అవసరమైన అన్ని పరికరాలు అమర్చుకోవాలని ఎత్తైన ప్రదేశాలలో కేంద్రాలను ప్రారంభించాలని సిబ్బంది ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఉండాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న గన్ని బ్యాగులో మాత్రమే ధాన్యం నింపాలని, బయటికి గన్ని బ్యాగులు ఇవ్వరాదని వరి కోత యంత్రం 80 %శ% 20 ఆర్పిఎం స్పీడులో మాత్రమే నడపాలని, మెచ్యూరి అయిన తర్వాత మాత్రమే వరి కోత కోయాలని, సన్న వడ్లకు, దొడ్డు వడ్లకు వేరువేరు గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలని ఎరుపు రంగు ట్రాడు సన్న వడ్లకు, ఆకుపచ్చ రంగు ట్రాడు లావు రకం వడ్లు నింపే విధంగా సూచించాలని, రైతుల వడ్లు కాంటా అయిన తర్వాత వెంటనే మిల్లులకు తరలించాలని మండల స్థాయిలో ఎంపీడీవో, తహసిల్దార్, ఎస్ హెచ్ ఓ, ఎం ఏ ఓ కలిపి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని వారు అందరూ మండల స్థాయిలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఏవైనా సమస్యలు ఉంటే మండల స్థాయి కమిటీ లోనే పరిష్కరించుకోవాలని మండల స్థాయి లో పరిష్కారం కానీ వాటిని మాత్రమే జిల్లా స్థాయి కమిటీకి నివేదించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాస్థాయిలో కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లాలో ఈ ఖరీఫ్ ధాన్యం అక్టోబర్ 4వ వారం నుండి మార్కెట్ కు వచ్చే అవకాశం ఉందని ,దీనిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం సేకరణ పై ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు, తేమను కొలిచేయంత్రాలు ,ధాన్యాన్ని తూర్పార బట్టే యంత్రాలు, గన్ని బ్యాగులు సమకూర్చుకోవాలని, ధాన్యం కాటా అయినా వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని, వాటి లెక్క ప్రకారం రైతులకు డబ్బులు చెల్లించే ఏర్పాటు చేయాలని అంతరాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న మండలాల్లో పక్క రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా నిఘా ఏర్పాటు చేయాలని ఈ ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోని, గత సంవత్సరంలో గుర్తించిన సమస్యలన్నింటిని ఈ సంవత్సరం లేకుండా చూసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా పౌర పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాము, డి ఆర్ డి ఓ వి.వి అప్పారావు, డి సి ఓ పద్మ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నాగేశ్వర్ శర్మ, సివిల్ సప్లై అధికారులు శ్రీనివాస్ రెడ్డి, బెనర్జీ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## మావోయిస్టులకు వరుస దెబ్బలు

**నాగపూర్/హైదరాబాద్,**

ఏరివేత తప్పదు..లొంగిపోతే బతికిపోతారని కేంద్ర హోంమంత్రి హెచ్చిరికల నేపథ్యంలో మావోయిస్టులు భారీగా లొంపోతున్నారు. లొంగిపోయిన వారు బతికిపోతే..లొంగని వారు తూటలకు బలవుతున్నారు. వచ్చే మార్చిలోగా మావోలను అంతం చేస్తామని, ఆపరేషన్ కగార్ చేపట్టి వందలాది మందిని మట్టుపెట్టారు. ఈ క్రమంలో కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఇదిలావుంటే మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మల్లోజుల బాటలో కీలక నేతలు నడిచేందుకు సిద్ధమయ్యారు. మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు రెడీ అయ్యారు. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ముందు ఆశన్న లొంగిపోనున్నారని సమాచారం. ఆయనతో పాటు మరో 70 మంది మావోయిస్టులు కూడా సీఎం ముందు జనజీవన స్రవంతిలో కలవనున్నారు. బుధవారం ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో 27 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రకటించారు. వీరిపై రూ.50లక్షల రివార్డు ఉంది. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో ఈ మేరకు మల్లోజులను పోలీసులు మీడియా ముందుకు తీసుకొచ్చారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఈ రెండు షాకులతో మావోస్టులు అల్లాడుతుంటే.. తాజాగా ఆశన్న లొంగిపోతున్నారనే వార్త.. వారికి మరో దెబ్బ తగినట్లే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత, దాదాపు రెండో స్థానంలో చలామణి అవుతున్న మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి బుధవారం ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట అధికారికంగా లొంగిపోయారు. సీఎం సమక్షంలో వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల, ఆయన బృందాన్ని సీఎం ఫడణవీస్ జన జీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. తీవ్ర ఒడిదొడుకులతో సాయుధ ఉద్యమం బలహీనపడుతోందన్న ప్రచారం నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి ఇది ఇబ్బందికర పరిణామంగా గమనించాలి. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల బహిరంగ లేఖలు రాస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్‌బ్యూరో నుంచి వైదొలిగారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడారు. మల్లోజులపై వందకు పైగా కేసులు ఉన్నాయి. మల్లోజుల సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు వేణుగోపాల్‌రావు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో ప్రవేశించారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ.6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు ప్రకటించారు. ఇదిలావుంటే ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్‌తో మావోయిస్టులు పెద్దఎత్తున లొంగిపోతున్నారు. సుక్మా జిల్లాలో బుధవారం ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ.50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు. మావోయిస్టు కంచుకోట బస్తర్‌లో సైతం గడ్చిరోలి తరహ భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు. ఇకపోతే

## జూబ్లీహిల్స్‌లో సాకులు వెదుకుతున్న బిఆర్ఎస్

**హైదరాబాద్,**

జూబ్లీహిల్స్‌లో ఓటమి భయంతో బిఆర్ఎస్ రకరకాల ప్రచారాలు చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.దేశంలో ఓట్ల చోరీ జరిగిందని చెప్పిందే కాంగ్రెస్ అని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓడిపోతామనే బీఆర్ఎస్ నేతలు సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ఓటర్ల జాబితా తయారు చేసిందే గత బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రామరాజ్యమని అభివర్ణించారు. తెలంగాణలోని ప్రజలందరూ రామరాజ్యాన్ని కోరుకుంటున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇదిలావుంటే మంత్రుల మధ్య వివాదాలపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రుల మధ్య వివాదాలు లేవని స్పష్టం చేశారు. తాను సీనియర్ కాంగ్రెస్ వాదినని చెప్పుకొచ్చారు. తనకి నీచ రాజకీయం చేసే శక్తి లేదు.. యుక్తి అంతకన్నా లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను పార్టీని నమ్ముకొని ఉన్నానని క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్‌లో బుధవారం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. పార్టీని నమ్ముకోకుండా అటు, ఇటు పోయే వ్యక్తిని తాను కాదని స్పష్టం చేశారు. తాను పార్టీని బలోపేతం చేసే వ్యక్తినని చెప్పుకొచ్చారు.

## ఉరితీతా..ప్రాణాంతక ఇంజక్షనా?

**న్యూఢిల్లీ,**

మరణశిక్షఅమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దేశంలో మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే కేంద్రం ఇచ్చిన సమాధానంతో ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలిందని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరఫున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు. అయితే, పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని.. దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరఫు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారిందని వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింది.

## కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**కామారెడ్డి,**

:భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. 44వ జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్, స్కూటీని ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్థానికుల ద్వారా సమచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోలీసుల కథనం ప్రకారం.. భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద ఉన్న 44వ జాతీయ రహదారిపై ఎలక్ట్రిక్ స్కూటీపై నలుగురు ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్ స్కూటీని ఢీకొట్టింది. దీంతో 3 సంవత్సరాల బాలుడు, మహిళ, వృద్ధుడు అక్కకక్కడే మృతి చెందగా.. ఆరు నెలల పాప పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ పాపను కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## గూగుల్ అంటే ఎందుకంత కడుపుమంట

**నెల్లూరు,**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గూగుల్ పై జగన్ మోహన్ రెడ్డి, ఆయన బ్యాచ్‌కు అంత కడుపు మంట ఎందుకని ఫైర్ అయ్యారు. విశాఖకు గూగుల్ రావడాన్ని వైసీపీ తప్ప అందరూ స్వాగతిస్తున్నారని చెప్పుకొచ్చారు. బుధవారం నెల్లూరులో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గూగుల్‌లో 6093 అని కొడితే జగన్ రెడ్డి జైలు జీవితం మొత్తం బయటకొస్తోందని సోమిరెడ్డి సెటైర్లు గుప్పించారు. గూగుల్ టేకవుట్ టెక్నాలజీ ద్వారా వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారిని సీబీఐ గుర్తించిందని తెలిపారు. జగన్ రెడ్డి అండ్ కో గుట్టు రట్టు చేసిందని గూగుల్‌పై కోపం పెంచుకొని ఉంటారని విమర్శించారు. రాజా ఆఫ్ కరప్షన్ అని కొట్టినా జగన్ చరిత్రనే గూగూల్ చూపిస్తోందని ఎద్దేవా చేశారు. తండ్రిని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోపిడీ చేసిన అవినీతి చరిత్ర బయటకు వస్తోందని.. అందుకునే గూగుల్ అంటేనే కడుపు మంటతో జగన్ అండ్ కో రగిలిపోతున్నారని దెప్పిపొడిచారు. రూ.1.33 లక్షల కోట్లతో గూగుల్ ఏపీకి రావడం చాలా గొప్ప విషయమని ఉద్ఘాటించారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. మంత్రి నారా లోకేష్ కృషితోనే కొత్త రాష్ట్రమైన ఏపీ ఈ ఘనతను సాధించిందని అభివర్ణించారు. గూగుల్ ఏపీలోకి అడుగు పెట్టడాన్ని వైసీపీ, జగన్ రెడ్డితో పాటు సాక్షి కూడా జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఏపీకి ప్రతిష్టాత్మకమైన సంస్థ వస్తుంటే సాక్షి మీడియాలో ఒక్క వార్త కూ?డా లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇంత కడుపుమంటతో రగిలిపోయే వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారని చెప్పుకోవాల్సి వచ్చినందుకు ఏపీ ప్రజలు చాలా బాధపడుతున్నారని విమర్శించారు. అలాంటి వ్యక్తి మళ్లీ ఏపీకి సీఎం అవుతానని కలలు కనడం మరింత దుర్మార్గమని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆక్షేపించారు.

## మతి తప్పి మాట్లాడటం మానుకోవాలి

**విజయవాడ,**

మతి తప్పి మాట్లాడటం మానుకోవాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకి బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. జిఎస్‌టి 2.0 అనేది గబ్బర్ సింగ్ ట్యాక్స్ కాదని.. గ్రేట్ సిస్టమ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ అని అభివర్ణించారు. బుధవారం విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో యామిని శర్మ మీడియాతో మాట్లాడారు. జీఎస్టీ 2.0.. భారత్ ఆర్థిక స్వావలంబనకు పునాది అని ఉద్ఘాటించారు. జీఎస్టీపై షర్మిల మాట్లాడింది అర్థం లేని రాజకీయ పిచ్చి ప్రచారం మాత్రమేనని ధ్వజమెత్తారు. జీఎస్టీ 2.0 సామాన్యులపై పన్ను భారాన్ని తగ్గించి.. చిన్న వ్యాపారాలకు సులభతరం చేస్తూ, రాష్ట్రాలకు మరింత ఆర్థిక స్వాతంత్ర్యం÷-ర ఇస్తోందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌కి ఇవి ఎందుకు కనిపించవని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలకి అభివృద్ధి కన్నా అబద్దాల మీద రాజకీయాలు చేయడం అలవాటని యామిని శర్మ విమర్శించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# గుండెపోటుతో పిచ్‌పై కుప్పకూలిన ఆటగాడు

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో విషాదం చోటు చేసుకుంది. క్రికెట్ ఆడుతూ ఓ బౌలర్ పిచ్‌పై కుప్పకూలిపోయి మరణించాడు. ఈ ఘటన మొరాదాబాద్‌లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో జరిగింది. అహ్మర్ ఖాన్ అనే బౌలర్ మ్యాచ్ లాస్ట్ బాల్ వేసి తన జట్టును గెలిపించి గుండెపోటుతో కన్నుమూశాడు.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో విషాదం చోటు చేసుకుంది. క్రికెట్ ఆడుతూ ఓ బౌలర్ పిచ్‌పై కుప్పకూలిపోయి మరణించాడు. ఈ ఘటన మొరాదాబాద్‌లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో జరిగింది. అహ్మర్ ఖాన్ అనే బౌలర్ మ్యాచ్ లాస్ట్ బాల్ వేసి తన జట్టును గెలిపించి గుండెపోటుతో కన్నుమూశాడు.బిలారి చక్కెర మిల్లు మైదానంలో యూపీ వెటరన్స్




క్రికెట్ అసోసియేషన్ టోర్నీని నిర్వహించారు. ఈ టోర్నీలో మొరాదాబాద్, సంభాల్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. మొరాదాబాద్ తరపున అహ్మర్ ఖాన్ ఆడాడు. మొరాదాబాద్ మొదట బ్యాటింగ్ చేసి ఒక లక్ష్యం నిర్ణయించగా.. తర్వాత సంభాల్ జట్టు ఆ లక్ష్యాన్ని ఛేదించడానికి బాటింగ్ చేసింది. చివరి ఓవర్‌లో నాలుగు బంతుల్లో 14 పరుగులు చేస్తే సంభాల్ విజేతగా నిలుస్తుంది. అయితే లాస్ట్ ఓవర్‌ను ఎడమచేతి వాటం పేసర్ అహ్మర్ ఖాన్ వేశాడు. చివరి ఓవర్‌ను అతడు కట్టుదిట్టంగా వేయడంతో 11 పరుగుల తేడాతో మొరాదాబాద్ జట్టు విజేతగా నిలిచింది. ఇక ఈ మ్యాచ్‌లో అహ్మర్ ఖాన్ లాస్ట్ బాల్ వేసిన తరువాత పిచ్‌పై కూర్చుకున్నాడు. అయితే శ్వాస తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతూ.. వెంటనే కుప్పకూలాడు. తోటి ప్లేయర్స్, అలాగే గ్రౌండ్‌లో అందుబాటులో ఉన్న వైద్యుడు.. అహ్మర్ ఖాన్‌కి సీపీఆర్ అందించారు. అతడిలో కొంచెం కదలిక రావడంతో.. వెంటనే అంబులెన్స్‌లో దగ్గర్లోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అతడిని పరీక్షించిన డాక్టర్లు.. అప్పటికే గుండెపోటుతో మరణించినట్లు తెలిపారు. దీంతో అప్పటి వరకూ ఎంతో సంతోషంగా ఉన్న ప్లేయర్స్.. ఈ ఘటనతో తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# విరాట్ స్టైల్‌కు అభిమానులు ఫిదా

భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ప్రారంభానికి వారం రోజుల కంటే తక్కువ సమయం ఉంది. అంతకుముందు, విరాట్ కోహ్లీ భారతదేశానికి తిరిగి వచ్చాడు, ఇక్కడి నుంచి అతను ఇతర భారత ఆటగాళ్లతో కలిసి ఆస్ట్రేలియాకు వెళ్తాడు. కింగ్ కోహ్లీని మంగళవారం నాడు న్యూఢిల్లీ విమానాశ్రయంలో చూశారు, అక్కడ అతనిని ఘనంగా స్వాగతించారు. విమానాశ్రయంలో విరాట్ నల్లటి చొక్కా, తెలుపు ప్యాంటులో కనిపించాడు, అతని ఈ లుక్ ఫోటో బాగా వైరల్ అవుతోంది. విరాట్ కోహ్లీ న్యూఢిల్లీ విమానాశ్రయంలో కనిపించగానే



అభిమానులు ఎగబడ్డారు. అందుకే అతని నల్ల చొక్కా, తెలుపు ప్యాంటు ఫోటోను ఫ్యాన్స్ షేర్ చేస్తున్నారు. %ఖూా% 2025 ముగిసిన తర్వాత విరాట్ కోహ్లీ తన పిల్లలు, భార్యతో కలిసి లండన్ వెళ్లారు. ఇప్పుడు ఆస్ట్రేలియా టూర్‌కు వెళ్లేందుకు టీంతో కలిసేందుకు లండన్ నుంచి వచ్చారు. అతను గత సంవత్సరం %ు%20 ఫార్మాట్ నుంచి,టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. నివేదిక ప్రకారం, భారత జట్టు 2 వేర్వేరు ఫార్మాట్‌లలో ఆస్ట్రేలియాకు బయలుదేరుతుంది. కొంతమంది ఆటగాళ్ళు ఉదయం, మిగిలిన ఆటగాళ్ళు సాయంత్రం టిక్కెట్లు దొరికాయి. వారు వేర్వేరు టైంలలో ఆస్ట్రేలియా విమానాన్ని పట్టుకుంటారని చెప్పారు. టీమ్ ఇండియా ఇక్కడి నుంచి నేరుగా పెర్త్ వెళ్తుంది, అక్కడ అక్టోబర్ 19న భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మొదటి వన్డే మ్యాచ్ జరగనుంది.రిటైర్మెంట్ ఊహాగానాల మధ్య, విరాట్ ఛాంపియన్స్ ట్రోఫీ



2025 తర్వాత మొదటిసారిగా వన్డే మ్యాచ్ ఆడుతున్నాడు. కొద్ది రోజుల క్రితం చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత జట్టును ప్రకటించినప్పుడు, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే ప్రపంచ కప్ 2027లో ఆడటంపై ఎటువంటి స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు.ఈ వన్డే సిరీస్‌కు శుభ్‌మన్‌గిల్ భారత్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. చాలా కాలం తర్వాత రోహిత్ శర్మ ఈ వన్డే సిరీస్‌లో బ్యాట్స్‌మెన్‌గా కనిపిస్తాడు. గిల్ వన్డే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం ఇదే మొదటిసారి. ఇటువంటి పరిస్థితిలో 2027 ప్రపంచ కప్ కోసం విరాట్–రోహిత్ పట్ల చీఫ్ సెలెక్టర్ల వైఖరి ఇద్దరు సీనియర్ ఆటగాళ్ల కెరీర్‌కు మంచి సంకేతం కాదని విశ్లేషకులు అంటున్నారు.

# టీమ్ఇండియాకు కొలిసొస్తుందా?

మహిళల ప్రపంచకప్ 2025లో శ్రీలంక– న్యూజిలాండ్ మధ్య మంగళవారం జరిగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. శ్రీలంక ఇన్నింగ్స్ ముగిసిన వెంటనే వర్షం కురవడంతో న్యూజిలాండ్ బ్యాటింగ్ చేయలేకపోయింది. దీంతో మ్యాచ్?ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటన చేశారు. ఇక ఇరు జట్లు తలా ఒక పాయింట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక జట్టు 6 వికెట్ల నష్టానికి 258 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ సాధించింది. అయితే లంక ఇన్నింగ్స్ అనంతరం న్యూజిలాండ్ ఛేజింగ్ ప్రారంభించేలోపే స్టేడియంలో మళ్లీ వర్షం కురవడంతో మ్యాచ్?కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో మ్యాచ్ క్యాన్సిల్ అయ్యింది. ఇక ఈ మ్యాచ్ రద్దవడంతో శ్రీలంక 2 పాయింట్లతో పట్టికలో ఏడో స్థానంలో ఉంది. ఇప్పటిదాకా శ్రీలంక గెలుపు నమోదు చేయలేదు. నాలుగు మ్యాచ్‌ల్లో రెండు ఓడగా, ఇంకా రెండు మ్యాచ్?లు రద్దు అయ్యాయి. మరోవైపు న్యూజిలాండ్ 3 పాయింట్లతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. అయితే ఈ మ్యాచ్ రద్దు అవ్వడం ఈ రెండు జట్లకు భారీ దెబ్బకొట్టినట్లైంది.అయితే టోర్నీలో ప్రస్తుతం భారత్– కివీస్? మధ్య సెమీస్ రేసు రసవత్తరంగా ఉంది. తాజాగా మ్యాచ్ క్యాన్సిల్ అవ్వడంతో శ్రీలంకకు సెమీఫైనల్ అవకాశాలు కష్టమయ్యాయి. మరోవైపు కివీస్? కూడా సెమీస్ ఛాన్స్?లు సంక్లిష్టం చేసుకుంది. ఇది భారత్?కు ఒక రకంగా మంచి అవకాశం. టీమ్ఇండియా తమ తదుపరి మ్యాచ్?ల్లో అన్నింట్లో నెగ్గితే 10 పాయింట్లు వస్తాయి. ఒకవేళ కివీస్ ఇకపై ఆడే 3 మ్యాచ్?ల్లో విజయం సాధిస్తే 9 పాయింట్లే అవుతాయి. ఇక్కడ మరో ఇంట్రెస్టింగ్ ఏటంటే? భారత్– కివీస్ మధ్య కూడా ఒక మ్యాచ్ ఉంది. ఈ మ్యాచ్?లో నెగ్గిన వాళ్లకు సెమీ ఫైనల్?కు చేరుకునే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి.ఈ మ్యాచ్‌లో శ్రీలంక బ్యాటింగ్ ఎంచుకొని నిలక్షి డి సిల్వా (55 పరుగులు నాటౌట్, 28 బంతుల్లో) మెరుపులు మెరిపించింది. కేవలం 26 బంతుల్లోనే 50 పరుగులు మార్క్ అందుకుంది. ఈ క్రమంలో వరల్డ్?కప్ టోర్నమెంట్‌లో వేగవంతమైన అర్ధశతకం సాధించింది. ఇందులో 7 ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. కెప్టెన్ చమరి అటపట్టు (53 పరుగులు) అర్ధశతకం సాధించింది. దీంతో 6 వికెట్లకు లంక 258 పరుగులు చేసింది. కెప్టెన్ అటపట్టు, యువ బ్యాటర్ విశ్మీ గుణరత్నె (42)తో కలిసి 101 పరుగుల భాగస్వామ్యం నిర్మించింది. హసిని పెరెరా కూడా 44 పరుగులతో జట్టుకు మద్దతు ఇచ్చింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే అటాపట్టు అద్భుతమైన కవర్ డ్రైవ్‌తో ప్రారంభించి తన ధోరణి స్పష్టంచేసింది. తొలి విజయానికై ఎదురుచూస్తున్న శ్రీలంక టాప్‌ఆర్డర్‌లో వ్యూహాత్మక మార్పు చేసింది. 20 ఏళ్ల గుణరత్నెను కెప్టెన్‌తో కలిసి ఓపెనింగ్‌కు పంపింది, ఆ నిర్ణయం విజయవంతమైంది.

# ఎంపికలో సమూల మార్పులు చేయాలి

## ఆటగాళ్లు సెలక్టర్లకు అస్సలు భయపడకూడదు

## టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ అజింక్యా రహానే

టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ అజింక్యా రహానే సెలక్షన్ కమిటీలో నియామకాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. డొమెస్టిక్ క్రికెట్ సెలక్టర్ల ఎంపికలో పాత పద్ధతులతో కాకుండా, సమూల మార్పులు చేసి కొత్త విధానాలు అనుసరించాల్సి ఉందని అన్నాడు. అలాగే యువ ఆటగాళ్లు సెలక్టర్లకు అస్సలు భయపడకూడదని చెప్పాడు. రీసెంట్?గా తన యూట్యూబ్ ఛానెల్?లో ఛతేశ్వర్ పుజారాతో రహానే చిట్?చాట్ నిర్వహించాడు. ఈ క్రమంలోనే రహానే ఈ వ్యాఖ్యలు



చేశాడు. ప్రస్తుతం సెలక్షన్ కమిటీలో పేరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలంటే సదరు వ్యక్తి కనీసం 10 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉండి, క్రికెట్ నుంచి రిటైరై ఐదు సంవత్సరాలు దాటాలి. ఇదీ ప్రస్తుత నిబంధన. అలా అయితేనే దరఖాస్తు చేసుకునేందుకు



అవకాశం ఉంది. ఈ లెక్కన ఛతేశ్వర్ పుజారా రీసెంట్?గానే అంతర్జాతీయ క్రికెట్?కు గుడ్? బై చెప్పాడు. అతడు సెలక్షన్ కమిటీలో దరఖాస్తూ చేసుకోవాలంటే 2030 దాకా ఆగాల్సిందే! అయితే ఇలా కాకుండా రీసెంట్?గా రిటైరైన క్రికెటర్లే సెలక్షన్ కమిటీలో ఉండాలని అభిప్రాయపడ్డాడు. 'ఆటగాళ్లు సెలక్టర్లకు భయపడకూడదు. నేను ముఖ్యంగా దేశవాళీ క్రికెట్‌లో సెలక్షన్ కమిటీ నియామకం గురించి మాట్లాడాలనుకుంటున్నాను. సెలక్షన్ కమిటీ నియామకంలో మార్పులు జరగాలి. కెరీర్?లో అత్యుత్తమ స్థాయిలో క్రికెట్ ఆడి ఇటీవల రిటైర్ అయినా వాళ్లను సెలక్టర్లుగా నియమించాలి. అంతేకాని ఎప్పుడో 7– 8ఏళ్ల కిందట రిటైర్ అయిన వాళ్లను సెలక్టర్లుగా ఎంపిక చేస్తే ఎలా. అలా ఎంపిక చేయొద్దు. ఎందుకంటే క్రికెట్‌లో ఎప్పటికప్పుడు చాలా మార్పులు వస్తున్నాయి' 'అందుకు అనుగుణంగా సెలక్టర్ల మైండ్ సెట్ మారాల్సిన అవసరం ఉంది. 20– 30ఏళ్ల కిందట క్రికెట్ ఎలా ఆడారు? అన్న విధానాలతో నిర్ణయాలు తీసుకునేవారు వద్దు. టీ20, ఐపీఎల్ వంటి ఫార్మాట్లతో కొత్త తరం ఆడుతున్న మోడ్రన్ స్టైల్? క్రికెట్?ను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. సెలక్షన్ కమిటీలో దాదాపు అన్ని రాష్ట్రాల వాళ్లు ఉండేలా చూడాలి. అప్పుడే ఆటగాళ్లు స్వేచ్ఛగా, ధైర్యంగా క్రికెట్ ఆడగలరు' అని రహానే అన్నాడు. దీనికి పుజారా కూడా రహానే అభిప్రాయంతో ఏకీభవించాడు.

# భారత్-పాక్ మధ్య ముగిసిన హ్యాండ్‌షేక్ వివాదం

ఇటీవల ముగిసిన ఆసియా కప్ 2025 క్రికెట్ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య నెలకొన్న నో హ్యాండ్‌షేక్ వివాదం యావత్ క్రీడా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. పుల్వామా ఉగ్రదాడి తర్వాత భారత క్రికెటర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ పాకిస్థాన్ ఆటగాళ్లతో, అధికారులతో షేక్ హ్యాండ్ చేయకుండా తమ వైఖరిని కొనసాగించారు. అయితే, మలేషియాలో అక్టోబర్ 14న జరిగిన సుల్తాన్ ఆఫ్ జోహార్ కప్ 2025 హాకీ మ్యాచ్‌లో మాత్రం పరిస్థితి మారింది. భారత్ %ఖ%–21 జట్టు, పాకిస్థాన్ జూనియర్ హాకీ ప్లేయర్స్‌తో మ్యాచ్‌కు ముందు హ్యాండ్‌షేక్ ఇవ్వడం, హై–ఫైవ్ ఇవ్వడం జరిగింది. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మలేషియాలో జరిగిన సుల్తాన్ ఆఫ్ జోహార్ కప్ హాకీ మ్యాచ్ ప్రారంభం కావడానికి ముందు భారత్, పాకిస్థాన్ ఆటగాళ్లు ఒకరికొకరు హై–ఫైవ్ ఇచ్చుకున్నారు. ఈ సంఘటన హ్యాండ్‌షేక్ వివాదానికి ముగింపు పలికినట్లు క్రీడాభిమానులు భావిస్తున్నారు. వాస్తవానికి, ఈ మ్యాచ్ కంటే





ముందే, పాకిస్థాన్ హాకీ సమాఖ్య తమ జూనియర్ జట్టుకు నో–హ్యాండ్‌షేక్ పరిస్థితికి సిద్ధంగా ఉండాలని, భారత జట్టు హ్యాండ్‌షేక్ ఇవ్వడానికి నిరాకరిస్తే, దానిని పట్టించుకోవద్దని, భారత ఆటగాళ్లతో భావోద్వేగంగా ఎలాంటి వాదనకు లేదా ఘర్షణకు దిగొద్దని ఆదేశాలు జారీ చేసింది. గతంలో పాకిస్థాన్ హాకీ జట్టు భారత్‌కు ఆడటానికి రాలేదు. ఆ సమయంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు అధికంగా ఉండేవి.ఈ వివాదం సరిగ్గా సెప్టెంబర్ 14న జరిగిన ఆసియా కప్ క్రికెట్ మ్యాచ్‌తో మొదలైంది. పుల్వామా ఉగ్రదాడి జరిగిన తర్వాత భారత్–పాకిస్థాన్ మ్యాచ్ సందర్భంగా భారత జట్టు నో హ్యాండ్‌షేక్ విధానాన్ని అమలు చేసింది. ఆ మ్యాచ్‌కు ముందు టాస్ సమయంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, పాక్ కెప్టెన్ సల్మాన్ అఘాతో హ్యాండ్‌షేక్ ఇవ్వడానికి నిరాకరించాడు.తొలి మ్యాచ్‌లో మాత్రమే కాకుండా, సూపర్–4, ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లలో కూడా భారత క్రికెట్ జట్టు ఇదే నో హ్యాండ్‌షేక్ విధానాన్ని కొనసాగించింది. మ్యాచ్‌లు గెలిచిన తర్వాత కూడా భారత ఆటగాళ్లు పాక్ టీమ్‌తో షేక్ హ్యాండ్ చేయకుండానే నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లిపోయారు. ఈ వివాదం మరింత తీవ్రరూపం దాల్చింది. ఫైనల్ గెలిచిన తరువాత భారత జట్టు ఏసీసీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ తీసుకోవడానికి కూడా నిరాకరించింది. ఫలితంగా నఖ్వీ ట్రోఫీని తమతో తీసుకెళ్లారు. ఆ ట్రోఫీ ఇప్పటికీ భారత జట్టుకు అందలేదని సమాచారం. ఈ వివాదం మహిళల వన్డే ప్రపంచకప్‌లోనూ కొనసాగింది.

# నా కొడుక్కి కోహ్లీ అంటే పిచ్చి

**బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్**

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంటే తన కొడుకు తైమూర్‌కు పిచ్చి అని బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్ తెలిపింది. ఎప్పుడూ కోహ్లీ గురించే అడుగుతాడని, అతని ఫోన్ నంబర్ ఉందా? అని ప్రశ్నిస్తుంటాడని కరీనా కపూర్ చెప్పుకొచ్చింది. సినిమా స్టార్లు, యాక్టింగ్‌పై తైమూర్ ఏ మాత్రం ఆసక్తి చూపడని, కానీ కోహ్లీ, రోహిత్, లియోనల్ మెస్సీల గురించి మాత్రం తరుచూ అడుగుతుంటాడని కరీనా కపూర్ పేర్కొంది.తాజాగా తన ఆడపడుచు (భర్త సైఫ్ అలీ ఖాన్ సోదరి) సోహా అలీ ఖాన్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌కు హాజరైన కరీనా కపూర్.. తైమూర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తైమూర్‌కు నటనపై ఏ మాత్రం ఆసక్తి లేదని స్పష్టం చేసింది.యాక్టింగ్ క్లాస్‌లో జాయిన్ అవుతావా? అంటే తైమూర్ నో చెప్పేవాడు. ఒకసారి ప్రయత్నించి చూడంటే.. లేదమ్మా.. నేను యాక్టింగ్‌ను ఆస్వాదించలేనని చెప్పేవాడు. అందుకే మేం కూడా వాడిని బలవంతం చేయడం లేదు.తైమూర్.. ఎప్పుడూ నటులు, సినిమా స్టార్లు, మ్యూజిక్ గురించి ఏమీ అడగలేదు. కానీ ప్రతీసారి విరాట్ కోహ్లీ గురించి అడుగుతూ ఉంటాడు. నేను విరాట్ కోహ్లీకి మెసేజ్ చేయవచ్చా..? అతను రిప్లై ఇస్తాడా? నీ దగ్గర కోహ్లీ నెంబర్ ఉందా? అని ప్రశ్నిస్తుంటాడు.కోహ్లీతో పాటు రోహిత్ శర్మ నీకు ఫ్రెండ్సేనా? వాళ్ల బ్యాట్‌ను నాకు గిఫ్ట్‌గా ఇవ్వమని మెసేజ్ చేస్తావా? లియోనల్ మెస్సీ ఫోన్ నెంబర్ నీ దగ్గర ఉందా? అని అడుగుతుండేవాడు. వాళ్ల నెంబర్లు నా దగ్గర లేవని చెప్పేవాడిని. వానికి సినిమాలు, సినిమా యాక్టర్ల గురించి ఏ మాత్రం తెలియదు. ఎప్పుడూ స్పోర్ట్స్ స్టార్స్ గురించే అడుగుతుంటాడు.' అని కరీనా కపూర్ చెప్పుకొచ్చింది.ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ కాగా.. జీన్స్ ఎక్కడి పోతాయని, తాతా మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ వారసత్వాన్ని తైమూర్ కొనసాగిస్తాడేమోనని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సైఫ్ అలీ ఖాన్ తండ్రి మన్సూర్ అలీ ఖాన్ టీమిండియా మాజీ కెప్టెన్ అన్న సంగతి తెలిసిందే. టైగర్ పటౌడీ అని అతన్ని ముద్దుగా పిలుచుకునేవారు. భారత్ తరపున 46 టెస్టులు ఆడిన మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ 6 సెంచరీలు, 16 హాఫ్ సెంచరీలతో 2793 పరుగులు చేశాడు. ఆయన తర్వాత వారసులెవ్వరూ క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకోలేదు. తైమూర్ .. తాతా వారసత్వాన్ని కొనసాగిస్తాడేమో చూడాలి. కరీనా కపూర్‌ను సైఫ్ అలీ ఖాన్ 2012లో రెండో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. వీరికి 2016లో తైమూర్ జన్మించగా.. 2021లో జహంగీర్ పుట్టాడు. సైఫ్ అలీ ఖాన్ మొదటి భార్య అమృత సింగ్‌కు ఇబ్రహీం అలీ ఖాన్, సారా అలీ ఖాన్ ఉన్నారు. ఈ ఇద్దరూ సినిమాలనే కెరీర్‌గా ఎంచుకున్నారు.

# వానకాలం ధాన్యం సేకరణ పై నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ అక్టోబర్ 16 అక్షర కలం ప్రతినిధి :



ఏ ధాన్యం సేకరణకు సంబంధించి కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 9281423653 కు ఫిర్యాదులను తెలియజేయవచ్చు- జిల్లా కలెక్టర్.2025- 26 వానాకాలం ధాన్యం సేకరణ సందర్భంగా తలెత్తే సమస్యల పరిష్కారానికి నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ప్రారంభించారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు, సలహాలు, సూచనలను ఈ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 9281423653 కు కాల్ చేసి తెలియజేయాలని లేదా రాష్ట్రస్థాయి లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1967 లేదా 18004250033 కి తెలియజేయవచ్చని ఆమె వెల్లడించారు.జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోలు ఇది వరకే ప్రారంభమైందని కొనుగోలు కేంద్రాలలో ముమ్మరంగా కొనుగోళ్లు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.అయితే ధాన్యం సేకరణకు సంబంధించిన సమస్యలపై కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు, అలాగే రైస్ మిల్లులలో అన్లోడింగ్ సమస్యలు, కొనుగోలు కేంద్రాలలోని సమస్యలు ఈ కంట్రోల్ రూమ్ లోని పైన పేర్కొన్న ఫోన్ నంబర్లకు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెలియజేయవచ్చని చెప్పారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని, ఈ కంట్రోల్ రూమ్ లో పౌరసరఫరాలు, సహకార, వ్యవసాయ, మార్కెటింగ్,ట్రాన్స్పోర్ట్, రెవెన్యూ,పోలీస్, డిఆర్డిఓ తదితర శాఖలకు సంబంధించిన సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు విడతల్లో సిబ్బంది కంట్రోల్ రూమ్ లో ఉండి ఫిర్యాదులను స్వీకరిస్తారని, వచ్చిన ఫిర్యాదులు అన్నింటిని రిజిస్టర్లో నమోదు చేయడం జరుగుతుందని, తక్షణమే ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు తెలియజేయడం ద్వారా సమస్యలను పరిష్కరించే ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.అదనపు కలెక్టర్లు నారాయణ అమిత్, జే .శ్రీనివాస్ ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ ,జెడ్పి సీఈవో శ్రీనివాసరావు ఉన్నారు.

## ఈనెల 18న జరిగే బీసీల బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ..ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



నల్లగొండ అక్షరకలం /ప్రతినిధి :

రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18న జరిగే బిసి బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు గురువారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ బీసీల 42 శాతం రిజర్వేషన్ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం దృఢ సంకల్పంతో అసెంబ్లీలో కూడా తీర్మానం చేసిందని తెలిపారు. బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్ అదృశ్య శక్తులతో కలిసి అడ్డుకున్నాయని విమర్శించారు. 18న జరిగే బీసీ బంద్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కత్తుల కోటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, కెవిఆర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అలసత్వం వహిస్తున్న హాస్టల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

### పిడిఎస్యు, ఏఐఎస్బి ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు ఫిర్యాదు

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16:



జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తూ విధుల్లో అలసత్వంగా వ్యవహరిస్తున్న ఏఎస్డబ్ల్యూఓ, దొనబండ హాస్టల్ వార్డెన్ సురేష్, బెల్లంపల్లి ప్రీ మెట్రిక్ బాయ్స్ హాస్టల్ వార్డెన్ కోరుట్ల శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు, ఏఐఎస్బి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వీరిపై గురువారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్, ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్ని గౌడ్ లు మాట్లాడుతూ, జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ వసతి గృహాల్లో దొనబండ హాస్టల్ వార్డెన్, ఏఎస్డబ్ల్యూఓ సురేష్ తన హాస్టల్లో సమయపాలన పాటించకుండా, నిర్లక్ష్యంగా ఉంటూ, తన సొంత పనులకు తిరుగుతూ, సరిగా విధులు నిర్వహించడం లేదని, హాస్టల్లో విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వకుండా, మెనూ పాటించకుండా, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. అదేవిధంగా బెల్లంపల్లి హాస్టల్ వార్డెన్ కోరుట్ల శ్రీనివాస్ విద్యార్థులకు పల్లిపట్టీలు, అరటిపండ్లు పెట్టకుండా, కాస్మోటిక్స్ చార్జీలు చెల్లించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని తెలిపారు. ఇటీవల ఒక హాస్టల్ తనిఖీల కోసం ఏఎస్డబ్ల్యూఓ సురేష్ వెళ్ళగా తనతో పాటుగా నిబంధనలకు విరుద్ధంగా బెల్లంపల్లికి చెందిన మరో హాస్టల్ వార్డెన్ ను తీసుకెళ్లడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. లక్షెట్టిపేట్ లోని పోస్ట్ మెట్రిక్ బాయ్స్ హాస్టల్ లో 40 మంది విద్యార్థులు ప్రొసీడింగ్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏఎస్డబ్ల్యూ కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ప్రొసీడింగ్స్ అంశాన్ని మంత్రికి ప్రత్యేకంగా వివరించినట్లు తెలిపారు ఈ విషయమై మంత్రి లక్ష్మణ్ స్పందిస్తూ సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీని ఫోన్ లో సంప్రదించి, వెంటనే విచారణ ప్రారంభించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏఎస్డబ్ల్యూఓ పై, మెనూ పాటించని బెల్లంపల్లి హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. విధుల్లో అలసత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై, వార్డెన్ లపై విచారణకు ఆదేశించానని, ప్రభుత్వ పరంగా, శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## రోడ్డుకు ఇరువైపులా కంపచెట్ల తొలగింపు.

అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 16,



నర్వ : నర్వ మండలం రాయికోడ్ గ్రామం నుండి నర్వ మండల కేంద్రం వరకు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లను గురువారం తొలగించడం జరిగింది.రాయికోడ్ గ్రామం నుంచి నర్వకు పోయే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు, రోడ్డుకు ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు ఉండడంవల్ల రహదారి వెంబడి అక్కడక్కడ యాక్సిడెంట్లు కావడం వల్ల రాయికోడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ గారిని కలిసి వివరించడం జరిగింది.నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంబడే స్పందించి రాయికోడ్ గ్రామం నుండి నర్వ వరకు ఈ యొక్క చెట్లను తీయడానికి జేసిబి ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని రాయికోడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దగ్గరుండి పని చేయించడం జరిగింది..

## ఎర్రమంజిల్ ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు రోడ్లు భవనాల శాఖపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

హైదరాబాద్ అక్టోబర్ 16 అక్షర కలం ప్రతినిధి:

హ్యామ్ రోడ్లు, స్టేట్ రోడ్స్,, సి ఆ ర్ ఫ్ , టిమ్స్ హాస్పిటల్స్ వంటి పలు అంశాలపై మంత్రి కూలంకషంగా చర్చించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఎన్సీలు మోహన్ నాయక్, జయభారతి, సి.ఈలు రాజేశ్వర్ రెడ్డి, బి.వి. రావు, కిషన్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూగత ప్రభుత్వం రోడ్ల నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం వహించింది.ప్రజా ప్రభుత్వం హ్యామ్ విధానంలో పెద్ద ఎత్తున రాష్ట్ర రోడ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ అంశంపై అత్యంత సీరియస్గా ఉన్నారు.రేపు జరిగే క్యాబినెట్ సమావేశంలో రోడ్ల నిర్మాణంపై కీలక నిర్ణయం తీసుకోనున్నాం.వచ్చే 30 నెలల్లో నాణ్యమైన రోడ్ల కోసం దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుంది.'ద బెస్ట్ రోడ్స్ ఇన్ తెలంగాణ' అనే చర్చ దేశవ్యాప్తంగా వినిపిస్తుంది. దేశానికే రోల్ మోడల్గా ఆర్ అండ్ బి శాఖ నిలుస్తుంది.దశలవారీగా హ్యామ్ రోడ్ల నిర్మాణం జరుగుతుంది.పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించే టిమ్స్ హాస్పిటల్స్ పనులు వేగంగా పూర్తి చేసి, త్వరలో ప్రారంభించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది అని మంత్రి గారు అన్నారు.




## అధికారుల నిర్లక్ష్యానికి యువరైతు మృతి.

అక్షర కలం, కొండమల్లేపల్లి.



కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామానికి చెందిన జట్టమని శ్రీను, వెంకటమ్మ దంపతుల కుమారుడు జట్ట మోని వెంకటేష్ తన సొంత ఊర్లో వ్యవసాయ%శీ% చేస్తూ పార్ట్ టైం గా టైల్స్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇదే క్రమంలో గురువారం రోజున ఉదయం తన వ్యవసాయ పొలంలో పని నిమిత్తం వెళ్లాడు. పొలంలో కరెంటు తీగ తెగి పడిపోయిన విషయం గమనించకుండా నడుచుకుంటూ వెళ్లే క్రమంలో కరెంటు తీగ కాలికి తగలడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిన యువరైతు జట్టమని వెంకటేశ్. చింతకుంట్ల గ్రామంలో 11 కెవి కరెంటు వైర్లు ఐదారు రోజుల క్రితం కురిసిన వర్షాలకు తెగి దాదాపు పది రోజుల అవుతుందని గ్రామస్తులు విద్యుత్ అధికారులు ఏఈ, మరియు లైన్మెన్ లకు విన్నవించారు. అయినా కూడా సమాచారం ఇచ్చిన స్పందించకపోవడం వలన కరెంట్ షాట్ తగిలి జెట్టమోని వెంకటేష్ మృతి చెందాడు అని తల్లిదండ్రులు, గ్రామస్తులు మరియు. కరెంట్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే వెంకటేష్ అనే యువకుడు మరణించాడని అధికారులపై మండిపడుతున్నారు. దీంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు, గ్రామస్తులు మృతదేహాన్ని ట్రాక్టర్లో తీసుకువచ్చి కొండమల్లేపల్లి నల్గొండ రోడ్లో గల కరెంట్ ఆఫీసులో న్యాయం చేయాలంటూ మృతదేహాన్ని ఉంచి ధర్నా చేపట్టారు. దీంతో కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని కలగజేసుకొని తల్లిదండ్రులకు గ్రామస్తులకు నచ్చచెప్పి ధర్నాను విరమింప చేశారు. తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అజ్మీర రమేష్ పేర్కొన్నారు.

## బైకు ఆటో ఢీ వ్యక్తి మృతి

మందమర్రి/ చెన్నూరు అక్టోబర్16 అక్షర కలం ప్రతినిధి:-

మందమర్రి మండల కేంద్రం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైస్ట్ స్కూల్ దగ్గర బుధవారం రాత్రి సుమారుగా 8:00 గంటలకు మంచిర్యాల నుండి మందమర్రి వైపు వెళ్లే నేషనల్ హైవే రోడ్డుపై బీమా సుధాకర్ 65సంవత్సరాలు, బిజినెస్, తిమ్మాపూర్ నివాసి అను వ్యక్తి నివాసం ఉండే అపార్ట్మెంట్ లోని గణేష్ కిరాణం షాపు పని మీద వెళ్లి, పని ముగించుకొని తిరిగి తన ద్విచక్ర వాహనం మీద ఇంటికి తిరిగి వస్తుండగా, అదే సమయంలో మంచిర్యాల వైపు నుండి బెల్లంపల్లి వైపునకు వెళ్తున్న ఆటోను దాని డ్రైవర్ అతివేగంగా,అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి ఆటోతో ఢీ కొట్టగా భీమా సుధాకర్ కింద పడిపోయినాడనీ, ఈ ఆక్సిడెంట్ విషయం తెలిసిన వెంటనే భీమా నగేష్ వచ్చి తన కారులో సుధాకర్ ను చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్ పరిశీలించి సుధాకర్ మరణించాడని నిర్ధారించగా, మృతుని బాబాయ్ అయినటువంటి భీమా నగేష్ గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ ఒక ప్రకటన తెలియజేశారు.

## నల్గొండ జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఓ అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు.

అక్షర కలం/ ప్రతినిధి :



దీపావళి సందర్భంగా క్రాకర్స్ షాపు ఏర్పాటుకు అనుమతి కోసం షాపు నిర్వాహకుడి వద్ద రూ. 8,000 లంచం తీసుకుంటుండగా రెడ్హ్యాండెడ్గా దొరికాడు. ఏసీబీ అధికారులు కార్యాలయంలో తనిఖీలు చేపట్టి, అధికారిని విచారిస్తున్నారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

## నల్గొండ జిల్లా ఇన్చార్జి అబ్జర్వర్ మహంతికి దరఖాస్తు చేసుకున్న సలీం

మిర్యాలగూడ అక్టోబర్ 16 అక్షర కలం

20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ, పార్టీ ఆదేశాల మేరకు ఎన్ఎస్.యు.ఐ, యూత్ కాంగ్రెస్ లోనూ, ప్రస్తుతం మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్గా ఉంటూ కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న నాకు డిసిసి అధ్యక్ష పదవి మైనార్టీ కి ఇవ్వాలని ఏమ్.ఏ సలీమ్ గురువారం సంగతన్ సృజన్ అభ్యాస్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కు విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకులు, నల్గొండ జిల్లా ఇన్చార్జి అబ్జర్వర్ బిశ్వ రంజన్ మొహంటి కి దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేశానని,సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముందుండి చురుకుగా పనిచేస్తూ, పార్టీ ప్రతి కార్యక్రమంలో ముందుండి బిఆర్ఎస్,బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు ఎండగట్టడం జరిగిందని పార్టీ అభివృద్ధి పదంలో తీసుకో వడానికి నా వంతు సహాయ సహకారాలు చేస్తానని,ఏఐసిసి, టీపిసిసి పిలుపుమేరకు తన వంతుగా ముందుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న నాకు డి.సి.సీ అధ్యక్ష పదవి ఇవ్వాలని సలీం కోరారు.



## తహశీల్దార్ ఎదుట ఇరువురు నిందితుల బైండోవర్

అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 16:



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇరువురు నిందితులను గురువారం పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ, పట్టణానికి చెందిన పాత గంజాయి నేరస్తుడు మక్కల గంగాధర్ పై సస్పెక్ట్ షీట్ సైతం కలదని, రానున్న ఆరు నెలల కాలానికి గంగాధర్ తన నేర ప్రవృత్తిని వీడి, సత్ప్రవర్తనతో ఉండాలని సూచిస్తూ మండల తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా సింగరేణి కేకే ఓసిపి స్టోర్స్ లో మంగళవారం ముగ్గురు నిందితులు దొంగతనానికి యత్నించగా వారిలో ఇరువురు నిందితులు బావండ్లపెల్లి శివ, సెగ్గాం అజయ్ లను సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది పట్టుకొని, పోలీసులకు అప్పగించడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని, ఆ కేసులో పరారిలో ఉన్న మరో నిందితుడైన సల్ల వెంకటేష్ ను గురువారం అదుపులోకి తీసుకొని, అతనిని సైతం మండల తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, నేర ప్రవృత్తిని మాని, సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు. బైండోవర్ నిబంధనలు అతిక్రమించితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలి...

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరాను వెంటనే అందించాలి...
- నిర్మాణాల పురోగతి ని ఆన్లైన్ లో వెంటనే నమోదు చేయాలి...
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....

మెదక్, అక్టోబర్ 16 (అక్షర కలం):-

పాపన్నపేట్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పొడిచిన పల్లి గ్రామంలోని ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలని,దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబందించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయి లో అధికారులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.గురువారం పాపన్నపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,ఇందిరమ్మఇండ్ల నిర్మాణ పురోగతి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని... ఏ కేంద్రం లోను ఎలాంటి సమస్య రాకూడదని అధికారులకి తెలిపారు తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని...కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు .కొనుగోలు కేంద్రలాలో సమస్య లు ఏమైనా ఎదురైతే తమ దృష్టి కి తీసుకవస్తే... తప్పకుండ పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను , గన్ని సంచులకు సంబందించిన వివరాలని, రిజిస్టర్ లను, ఆన్లైన్ ప్రక్రియ ను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. నాణ్యతగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలని జిల్లా కలెక్టర్ అధికార ఆదేశించారు. పొడిచిన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉన్న వారికి బిల్లులు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక





# సాయిదుర్గా తేజ్ ..సంబరాల ఏటిగట్టు


## బర్త్‌డే విషెస్‌గా ఫస్ట్ గ్లింప్స్ విడుదల

సాయిదుర్గా తేజ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ఎస్.వై.జి' (సంబరాల ఏటిగట్టు). ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. రోహిత్.కె.పి దర్శకత్వం వహిస్తున్నారు. సాయి దుర్గాతేజ్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'అసుర సంధ్యవేళ మొదలైంది.. రాక్షసుల ఆగమనం..' అంటూ సాయి దుర్గాతేజ్ పవర్‌ఫుల్ డైలాగుతో ఆకట్టుకున్నారు. 'విరూపాక్ష' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత టాలీవుడ్ హీరో సాయిదుర్గతేజ్ శక్తిమంతమైన పాత్రలో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. ఈ సినిమాకు రోహిత్ కె.పి దర్శకత్వం వహిస్తుండగా.. ప్రైమ్ షో ఎంటర్‌టైనమెంట్ బ్యానర్‌పై కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.సాయి ధరమ్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి అతడికి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. ఫస్ట్ గ్లింప్స్‌ను వదిలారు. సాయి తేజ్ ఇందులో బాలీ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. 125కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఐశ్వర్యలక్ష్మీ కథానాయికగా నటిస్తుండగా. జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# శ్రీకమల్ కొత్త సినిమా కత్తిలాంటి కుర్రాడు




ప్రముఖ దర్శకుడు విజయ్ భాస్కర్ తనయుడు శ్రీకమల్ ప్రస్తుతం తెలుగులో హీరోగా నటిస్తున్నాడు. అతని తొలి చిత్రం 'జిలేబీ' 2023లో విడుదలైంది. విశేషం ఏమంటే... ఈ సినిమాను విజయ్ భాస్కరే డైరెక్ట్ చేశారు. జీవిత, రాజశేఖర్ కుమార్తె శివానీ ఇందులో హీరోయిన్. గుంటూరు రామకృష్ణ, అంజు అస్రాని ఈ సినిమా నిర్మించారు. ఇది మలయాళ చిత్రం 'అది కప్యారే కూటమణి' సినిమాకు రీమేక్. అయితే ఈ సినిమా విడుదల సమయంలో ఇక్కట్లు పడ్డారు నిర్మాతలు. తన కొడుకు నటించిన తొలి చిత్రం విడుదలకు సమస్యలు రావడంతో విజయ్ భాస్కర్ అతనితో రెండో సినిమా చేస్తూ దాన్ని ఆయనే నిర్మించారు. అదే 'ఉషా పరిణయం' . శ్రీకమల్ ఫస్ట్ మూవీ 'జిలేబీ' 2023 ఆగస్ట్ నెలాఖరులో విడుదలైతే, సరిగ్గా యేడాది తర్వాత అదే ఆగస్ట్ నెలలో 'ఉషా పరిణయం' మూవీ రిలీజ్ అయ్యింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఈ మూవీతో తన్వీ ఆకాంక్ష హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఈ సినిమాను తాము క్వాలిటీతో తీసినా... విడుదల సమయంలో అనుకోని సమస్యలు ఎదురయ్యాయని, వేరే సినిమాలతో పోటీ పడటం ఇష్టం లేక తాము తమ చిత్రాన్ని వాయిదా వేసుకుంటే... అదే రోజుకు మరో పది, పన్నెండు సినిమాలు వచ్చేయని దర్శక నిర్మాత విజయ భాస్కర్ తెలిపారు. 'ఉషాపరిణయం' మూవీ గురించి ఇటీవల ఆయన మాట్లాడుతూ, 'మా అబ్బాయి శ్రీకమల్ ను హీరోగా నిలబెట్టాలని, నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టాలని 'ఉషా పరిణయం' సినిమాను సొంతంగా తీశాం. దాని ద్వారా ఎంత నష్టపోయామనే విషయాన్ని పక్కన పెడితే... మా ప్రధాన లక్ష్యం ఏదైతే ఉందో దానిని ఒక మేరకు నెరవేర్చగలిగాం. ఆ సినిమా శ్రీకమల్ కు నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. రాబోయే రోజుల్లో నటుడిగా అతను ఏమిటనేది ఎవరైనా బేరీజు వేసుకోవాలంటే ఆ సినిమా చూడొచ్చు. ఆ మేరకు మేం సక్సెస్ అయ్యాం' అని అన్నారు. ఇప్పుడు అదే ఉత్సాహంతో తన కుమారుడు శ్రీకమల్ తోనే 'కత్తిలాంటి కుర్రాడు' అనే సినిమాను తన దర్శకత్వంలోనే తీయబోతున్నట్టు కె. విజయ భాస్కర్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు.


# శర్వానంద్‌తో శ్రీను వైట్ల తదుపరి మూవీ

శ్రీను వైట్ల ఒకప్పుడు తెలుగులో క్రేజీయెస్ట్ డైరెక్టర్. యువ కథానాయకులతోనే కాదు స్టార్ హీరోలతోనూ సినిమాలు చేసి తన సత్తాను చాటుకున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ సక్సెస్ ను అందుకున్నాయి. అయితే... 2011లో వచ్చిన 'దూకుడు' తర్వాత మళ్ళీ శ్రీను వైట్ల ఆ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయారు. అంతేకాదు... 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంథోని' సినిమా తర్వాత ఆయన ఏకంగా ఐదేళ్ళు దర్శకత్వానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇక గత యేడాది 'విశ్వం' సినిమాతో మళ్ళీ లైమ్ లైట్ లోకి వచ్చిన శ్రీను వైట్ల... ఆ తర్వాత ఎట్టకేలకు ఓ ప్రాజెక్ట్ ను సెట్ చేయగలిగాడు. 'ఢీ' సినిమా తర్వాత దానికి సీక్వెల్ గా మంచు విష్ణుతోనే శ్రీను వైట్ల సినిమా చేస్తాడనే ప్రకటన వచ్చింది. కానీ అది పట్టాలెక్కలేదు. ఈ లోగా గోపీచంద్ హీరోగా 'విశ్వం' సినిమాను శ్రీను వైట్ల తెరకెక్కించాడు. ఇది థియేటర్లలో పెద్దంత ఆడకపోయినా... ఓటీటీలో బాగానే వీక్షకులను మెప్పించింది. అప్పటి నుండి మరో సినిమాను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడు. ఆ మధ్య నితిన్ హీరోగా శ్రీను వైట్ల ఓ సినిమా చేయబోతున్నాడనే ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు శర్వానంద్ తో శ్రీను వైట్ల ప్రాజెక్ట్ లాక్ అయ్యిందని తెలుస్తోంది. 'విశ్వం'కు రచన చేసిన నందు ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నాడని అంటున్నారు. శ్రీను వైట్ల చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఈ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట.



# శివలో చైను లాగే సీన్ అద్భుతం

కొన్ని సినిమాలు మన మనస్సుల్లో చెరగని ముద్ర వేస్తాయి. రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'శివ' అలాంటి సినిమానే అని ప్రముఖ ఫిల్మ్ మేకర్ అశుతోష్ గోవారికర్ అన్నారు. ముఖ్యంగా సినిమా ప్రారంభ సన్నివేశాలు, హీరో నాగార్జున నటన, సైకిల్ చైన్ లాగే సీన్‌లు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. నవంబర్ 14న 'శివ' రీరిలీజ్ కానున్న సందర్భంగా సినిమాపై అశుతోష్ గోవారికర్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఇందులో నాగార్జున నటన అదుర్స్.






# టీవీ షోలో పెళ్లి చేసుకున్న అవికాపై విమర్శలు

చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ ఇటీవలే తన ప్రియుడు మిళింద్ చద్వానీని పెళ్లాడిన విషయం తెలిసిందే. అయితే, ఆమె ఓ టీవీ రియాలిటీ షోలో పెళ్లి చేసుకోవడంతో పలు విమర్శలు ఎదురయ్యాయి. ఆమె వెడ్డింగ్ లుక్‌పై కూడా నెట్టింట ట్రోల్స్ వచ్చాయి. తాజాగా దీనిపై ఈ జంట ఘాటుగా స్పందించింది. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనేది తనకు చిన్నప్పటి కోరిక అని అవికా అన్నారు. తన నిర్ణయం సరైనదేనని చెప్పారు. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయాన్ని మిళింద్‌కు తెలిపినప్పుడు తను అంగీకరించాడు. ప్రజలు విమర్శిస్తారని ముందే చెప్పాడు. డబ్బు కోసమే అలా చేస్తున్నామని విమర్శలు వస్తాయని తెలిపాడు. కానీ, నా నిర్ణయంపై మేమిద్దరం సంతోషంగానే ఉన్నాం. మిళింద్ అంగీకరించడమే నాకు ముఖ్యం. ప్రజల గురించి పట్టించుకోను. ఇక నా పెళ్లి తంతు మొత్తం సంప్రదాయంగా జరిగింది. అందుకే కొందరు నా వెడ్డింగ్ లుక్‌పై ట్రోల్స్ చేస్తున్నారు. ఒకవేళ ఈ ట్రోల్స్ నా భర్త లుక్స్‌పై వచ్చిఉంటే నేను బాధపడేదాన్ని.. ఎందుకంటే ఆయన లుక్‌ను నేను డిజైన్ చేశాను. అలా రానందుకు ఆనందంగా ఉందని అవికా అన్నారు. ఇక టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవడంపై వచ్చిన విమర్శలను ఉద్దేశిస్తూ.. అవికా భర్త మిళింద్ మాట్లాడారు. ఈరోజుల్లో కనీసం 50 మంది ఫొటోగ్రాఫర్లు, వీడియో రికార్డు చేసేవారు లేకుండా ఏ పెళ్లి జరగడం లేదన్నారు. అందరి పెళ్లిళ్లలో ఇలాంటివి కామన్ అన్నారు. అవికా మంచి ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు.

# మత్స్యాద్రి ఆలయంలో హుండీ లెక్కింపు



**వలిగొండ అక్టోబర్ 16 అక్షరకలం:**

మండల పరిధిలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం సహాయ కమిషనర్,దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి భాస్కర్ సమక్షంలో ఆలయంలోని హుండీలు లెక్కించగా 114 రోజులకు గాను 11,89,195/పదకొండు లక్షల ఎన్నబై తొమ్మిది వేల నూట తొంబై ఐదు రూపాయలు,నిత్యాన్నదాన హుండీలో 4236/ రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి,ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు,బండి రవి,అంబాల ఉషయ్య,ఈతాప రాములు,కందుల శ్రీను,వేదపండితులు,కెనరా బ్యాంక్ సిబ్బంది వెంకటస్వామి,వరంగల్ శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు,సిబ్బంది,భక్తు పాల్గొన్నారు.

# నేడు సబ్లేడు గ్రామములో పశువులకు గాలి కుంటు టీకాలు వెటర్నరీ డాక్టర్ జానీ ఆధ్వర్యములో నిర్వహించినారు



**అక్షర కలం/పాలేరు:**

తిరుమలాయపాలెం మండలం సబ్లేడు గ్రామములో పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా ముందు జాగ్రతగా ఆవులకు గేదలకు మూడు నెలలు పై బడిన దూడలకు ఊరులో ఉన్న అన్ని పశువులకు టీకాలు వేసినారు డాక్టర్ జానీ మాట్లాడుతూ రైతులందరు పశువులకు వ్యాధి సోకకుండా టీకాలు వేయించుకోవాలి ఈ వ్యాధి సోకినట్లయితే జ్వరం వస్తుంది కాలి డెక్కల మధ్యలో పుండ్లు పడతాయి పాల దిగుబడి తగ్గిపోతుంది కాబట్టి ప్రతి ఒక్క రైతు పశువులకు గాలి కుంటు టీకాలు ఏపించుకోగలరు ఈ కార్యక్రమలో డాక్టర్ జానీ అక్బర్ పాషా పశువైద్య సిబ్బంది విజయరావు రంగారావు తేజ గోపాలమిత్రలు నెలమర్రి నారాయణ,మట్టె చిన్న వీరబాబు, భాస్కరరావు పాల్గొన్నారు.

# గుండె పోటుకు గురైతే సీ పీ ఆర్ చేసి ప్రాణాలను కాపాడొచ్చు-కలెక్టర్ సిక్తా పట్నాయక్




**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 16:**

అకస్మాత్తుగా గుండె పోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీ పీ ఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చు అని, ఈ సీ పీ ఆర్ విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్యాధికారులకు ఎం ఎల్ హెచ్ పి లకు సిపిఆర్ పై వేర్వేరుగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిపిఆర్ చేయడం, నేర్చుకోవడం వల్ల సగటు మనిషి ప్రాణాలను ఆగిపోయిన గుండెల్లో రక్తప్రసరణను మళ్లీ పెంపొందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను ఉపయోగించుకోవాలని సూచించారు. సిపిఆర్ చేయడం నేర్చుకొని సగటు వ్యక్తి యొక్క ప్రాణాన్ని కాపాడడానికి కృషి చేయాలని ఆరోగ్య శాఖలోని సిబ్బంది మాత్రమే కాకుండా సగటు మనిషి ఎవరైనా కూడా దీన్ని నేర్చుకోవచ్చని చెప్పారు.

# మంత్రుల రాకకై పనుల పర్యవేక్షణ.

## - జాయింట్ కలెక్టర్, శ్రీను, జిల్లా ఫిషర్స్ అధికారి తౌఫీఖ్.

**మక్తల్:**

మక్తల్ మండలంలోని సంగంబండ రిజర్వాయర్లో.మక్తల్ పెద్ద చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి,రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.రాష్ట్ర పశుసంవర్ధక,క్రీడల, యువజన సర్వీసుల మరియు మత్స్య శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి.పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి శుక్రవారం హాజరౌతున్నందునాఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.శ్రీను.జిల్లా ఫిషర్ అదికారీ తఫిక్ పరిశీలించారు. ఉదయం ఎనిమిది నరా గంటలకు సంగంబండ రిజర్వాయర్ కు చేరుకుని రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా మత్స్యకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పూర్తి గా ఉచిత సబ్సిడీతో ఉచిత చేప పిల్లల



పంపిణీ కార్యక్రమాన్ని మక్తల్ నుంచి ప్రారంభిస్తారు మక్తల్ పెద్దచెరువు నీటి జలాల్లోకి చాప పిల్లలను వదిలిపెడతారని. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని సమాచారం.

# పురుగులు లేని ఫుడ్ అందించాలని విద్యార్థుల ధర్నా

## - హామీ ఇచ్చిన డిఇఓ తాసిల్దార్.డిఎంసిఎస్

**అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16.**

మక్తల్: . పురుగులతో ఉన్న అన్నం తింటే ఏమవుతుంది మీ ఇంట్లో వస్తే ఇలా చేస్తారా ఎందుకు రచ్చ రచ్చ చేస్తున్నారని విద్యార్థులపై హేడ్మాస్టర్ అనడంతో పురుగులఅన్నం మీ







పిల్లలకు నువ్వు వడ్డించి తినిపిస్తావా అని విద్యార్థుల హెడ్మాస్టర్ మధ్యన వాగ్వివాదం జర్గింది చివరికి ఎబివిపి సంఘం మద్దతుతో పాఠశాలముందు తమకు పురుగులు లేని నాణ్యమైన అందించాలని పాఠశాల గేటు ముందు విద్యార్థులు ధర్నా చేశారు. విషయాన్ని తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ సతీష్ కుమార్. జిల్లా సివిల్ సప్లై అధికారి జిల్లా విద్యాధికారి గోవిందరాజులు విద్యార్థులను శాంతింప చేసి ఇక ముందు ఇలా జరగకుండా చర్యలు తీసుకుంటా మని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. మేనుప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని అందుకు హెడ్మాస్టర్. ఏజెన్సీలు. నిబంధనకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని ప్రస్తుతం పాఠశాలకు ఇచ్చిబియ్యాన్ని గోదాంకు పంపించి కొత్త బియ్యాన్ని సరఫరా అయ్యేలని సివిల్ సప్లై అధికారులకు జిల్లా విద్యాధికారి గోవిందరాజులు చేప్పారు. గత మూడు నాలుగు రోజులుగా రోజు అన్నంలో తెల్ల పురుగులు వస్తున్నాయని ఈ విషయాన్ని పలుమార్లు హెడ్మాస్టర్కు చెప్పిన పట్టించు కోవడం లేదని నీళ్ల చారు ముద్దిఅన్నం వడ్డిస్తారని తినలేక చెత్తకుండీలో పడేస్తున్నామని మధ్యాహ్నం అన్నం లేక ఆకలితో కుళాయి దగ్గర నీళ్లు తాగి క్లాసులకు వెళ్తున్నామని విద్యార్థులు అధికారుల ముందు తమ గోడు వేలపుచ్చుకొని బోరున వినిపించారు. బుధవారం రోజు స్థానిక మండల విద్యాధికారి అనిల్ గౌడ్ వచ్చి వివరించిన అధికారులను హెడ్మాస్టర్ నిలదీసిన ఈరోజు గురువారం కూడా పద్ధతి మార్చుకోకుండా పురుగులతో కూడిన అన్నం వడ్డించారని ఈ విషయాన్ని పాఠశాల హెడ్మాస్టర్ పురుగులు అన్నం తింటే ఏమౌతుంది ఆని మాట్లాడడం తమకు బాదేసిందని విద్యార్థు లు బోరున విలపించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ముందుగా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు భోజనం తిన్నాక విద్యార్థులకు వడ్డించాలన్న నిబంధనను హెడ్మాస్టర్ ఎక్కడ పాటించడం లేదని. మధ్యాహ్న భోజన పథకం గురించి ఏ విషయం చెప్పినా హెడ్మాస్టర్ నిర్లక్ష్యంగా మాట్లాడుతుంటాడని వంట వారికి వత్తాసు పలకడం అంతర్యమేమిటి అని విద్యార్థులు. ఏబివిపీ నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యంగావ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వమే చెప్తున్న ఇక్కడ ఎందుకు పాటించడం లేదని ఏబీవీపీ నాయకులు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు జలుబు తీసుకొని నాణ్యమైన బియ్యాన్ని పాఠశాలకు సప్లై చేసి పురుగులు లేని అన్నాన్ని వడ్డించేలా చర్యలు తీసుకోకుంటే ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన లేవదీస్తామని వినయ్ ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ వైఫల్యాలు తెలిసేలా బాకీ కార్డులు

## మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ

## కాంగ్రెస్ నాయకులను నిలదీయండి

## బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజా రమేష్

**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 16:**

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంకు వచ్చి నేటికీ ఒక పథకాన్ని సైతం ప్రజలకు సరిగా అందించలేదని, ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని పాత బస్టాండ్ జాతీయ రహదారి వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ కార్యక్రమానికి ఆయన టిఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి





వ్యాపారులకు, ప్రజలకు కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, గ్యారంటీల పేరుతో మోసం చేసి గద్దెనెక్కిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 22 నెలల గడిచిన గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆరోపించారు. మహిళలకు, విద్యార్థులకు, ఒంటరి మహిళలకు, రైతులకు, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రతీ ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ బాకీ పడిందని తెలిపారు. కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కాంగ్రెస్ బాకీ కార్డులు ప్రజలకు చేర్చాలని సూచించారు. చెన్నూరు నియోజకవర్గ ఓట్లతో గెలిచి, మంత్రి పదవి చేపట్టిన గడ్డం వివేక్ స్థానిక యువతకు 40 వేల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికలో చేసిన హామీని అటకెక్కించి, వారి ఇంట్లో మాత్రం మూడు ఉద్యోగాలు పొందారని ఎద్దేవ చేశారు. ప్రతి మహిళకు 2500 అని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ తెలంగాణ లోని ప్రతి మహిళకు ఈ 22 నెలలో 55000 బాకీ పడ్డారని, కళాశాలలో చదువుతున్న యువతికి స్కూటీ, ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం తదితర పథకాలు ఊసే లేకుండా పోయిందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎండి అబ్బాస్, కొంగల తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేష్, తోట సురేందర్,బట్టు రాజ్ కుమార్, కనకం రవీందర్ , పల్లె నర్సింహులు, మంతెన సుమన్, ముల్కల్ల రమేష్, అందె శ్రీకాంత్,సీపెల్లి సాగర్ బిఆర్ఎస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, టీబీజీకేఎస్ నేతలు పాల్గొన్నారు.

# బీటి రోడ్డు పనులు చేపట్టాలి.. సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో

## నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్

**అక్షర కలం /నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16.**

ధన్వాడ మండల పరిధిలోని కోండ్రోనిపల్లి గ్రామంలో బీటీ రోడ్డు పనులు చేపట్టాలంటూ గురువారం సిపిఐ ఆధ్వర్యంలో రోడ్డుపై రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ మాట్లాడుతూ




గత మూడు నెలల నుండి కొండ్రనిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రజలు అటు విద్యార్థులు గ్రామస్తుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన వివరించారు పలుసార్లు మండల స్థాయి. జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పనులు చేపట్టడం లేదని ఆయన విమర్శించారు.. పూసలపాడు కొండ్రనిపల్లి గ్రామాలకు వెళ్లే రహదారి కంకర తేలి గుంతలు ఏర్పడి వాహనదారులు నానా ఇబ్బందులకు గురవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కొండ్రనిపల్లి బీటీ రోడ్డు గుంతలమయం కావడంతో కొండ్రనిపల్లి గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సు కూడా బందు కావడం జరిగిందని ఆయన వివరించారు. అటు మూడు గ్రామాల రైతులకు ప్రజలకు విద్యార్థులకు రాకపోక సౌకర్యాలకు ఇబఅధికారులు స్పందించకపోతే. మూడు గ్రామాల రైతుల ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో కొండ్రనిపల్లి గ్రామస్తులు గ్రామం మాజీ సర్పంచ్ నర్సింలు, బాలరాజు, శాంతన్న, అబ్దుల్ హమీద్, మోహన్ రాజు, రామప్ప, పద్మా రెడ్డి, రాజప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పేట జిల్లా లో ఉత్తమ ఫలితాలు.

## - పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్,16.**



నారాయణపేట జిల్లా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నదని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ సిబ్బంది సమావేశం ఏర్పాటు చేసి వారిని అభినందిస్తూ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వారు తో కలిసి జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు గూడు కల్పించాలని ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఐదు లక్షలు రూపాయలతో ఇంటి నిర్మాణాలు చేపట్టిందన్నారు. నారాయణపేట జిల్లా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ ప్రదర్శించిందని రాష్ట్ర హౌసింగ్ ఎండి గౌతమ్ ప్రశంసించారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతికి కృషిచేసిన హౌసింగ్ సిబ్బంది నీ జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. అనంతరం హౌసింగ్ పీడీ శంకర్ నీ సన్మానం చేశారు.

# మహాభారత్ కర్ణుడు పంకజ్ ధీరజ్ మృతి

ప్రముఖ దర్శక, నిర్మాత బి.ఆర్. చోప్రా తెరకెక్కించిన బుల్లితెర ధారావాహిక 'మహాభారత్'లో కర్ణుడి పాత్రను పోషించిన పంకజ్ ధీర్ (68) కాన్సర్ తో బుధవారం కన్నుమూశారు. భారతీయ టెలివిజన్ రంగంలో పంకజ్ ధీర్ కు మంచి గుర్తింపు ఉంది. 'మహాభారత్' సీరియల్ లో కర్ణుడి పాత్రతో ప్రతి ఒక్కరికీ చేరువైన పంకజ్ 'మహా భారత్' తర్వాత 'చంద్రకాంత, ది గ్రేట్ మరాఠా, యుగ్, బధో బాహు'లో నటించారు. అలానే హిందీ చిత్రాలు 'సడక్, సోల్జర్, బాద్ షా' లో యాక్ట్ చేశారు. నటుడిగానే కాకుండా సినిమా రంగంలో ఎంటర్ పెన్యూర్ గానూ తన సత్తా చాటే ప్రయత్నం చేశారు పంకజ్ ధీర్. 2006లో ముంబైలోని జోగేశ్వరి లో తన సోదరుడు సట్లుజ్ ధీర్ తో కలిసి విశగే స్టూడియోజ్ ను ఏర్పాటు చేశారు. అలానే 2010లో మహాభారత్ లోని తన తోటి నటుడు గుఫీ పెయింటర్ తో కలిసి అభినయ్ యాక్టింగ్ అకాడమిని ప్రారంభించారు. పంకజ్ ధీర్ కుమారుడు నికితిన్ ధీర్ కూడా నటుడే కావడం విశేషం. అతను 'చెన్నయ్ ఎక్స్ ప్రెస్, షేర్షా ' వంటి చిత్రాలలో నటించాడు. టీవీ నటి క్రతికా సెంగర్ ను వివాహం చేసుకున్నాడు.

-------------

# ఓటర్ కార్డు సంబంధిత దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16:**



రాష్ట్రంలో నూతన ఓటరు కార్డులు, ఓటరు జాబితా సంబంధిత దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సహాయ ఎన్నికల



అధికారులు, తహశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ, నూతన ఓటర్ కార్డు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు పైబడిన ఓటర్లను గుర్తించాలని, వారి వివరాలను తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు, బూత్ స్థాయి అధికారులను నియమించి వారి వివరాలను పోర్టల్ లో నమోదు చేయాలని, వారికి నూతన ఓటరు కార్డులను అందించాలని తెలిపారు. ఫారం 6, 7, 8 లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, నూతన ఓటర్ కార్డుల కొరకు నమోదు చేసుకున్న అర్హత గల అభ్యర్థులకు తపాలా శాఖ ద్వారా ఓటరు కార్డుల పంపిణీ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, పంపిణీ చేయబడిన వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నూతనంగా నమోదైన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 100 సంవత్సరాల వయసు పైబడిన ఓటర్లను గుర్తించి వారి నిజ వయసు ఆధారంగా సవరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీకి చర్యలు తీసుకోవడంతో పాటు పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉపపాలన అధికారి చంద్రకళ, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ వలియత్ అలీ, బెల్లంపల్లి తహసిల్దార్ కృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలలో సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16:**



జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ, విద్యార్థులు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అక్టోబర్ 17 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా లక్షెట్టిపేట (బాలికల) గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమమర్పించాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్, ర్యాంకు ధ్రువీకరణ పత్రాల నకలు ప్రతులు జత పరచాలని సూచించారు. లక్షెట్టిపేట, చెన్నూరు, మందమర్రి, బెల్లంపల్లి (బాలికలు), బెల్లంపల్లి, కాసిపేట, కోటపల్లి, మంచిర్యాల, జైపూర్ (బాలుర) సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఖాళీగా ఉన్న సీట్లను అక్టోబర్ 18న లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసి, భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. బాలికల గురుకులాలలోని 6వ తరగతిలో ఎస్సి 6, ఎస్టి 2, బీసీ 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు ఉన్నాయని, 7వ తరగతిలో బీసి 5 సీట్లు, 8 వ తరగతిలో ఎస్సి 4, ఎస్టి 1, బీసీ 10, జనరల్ 6, మైనారిటీ 5, 9వ తరగతి లో ఎస్సి 3, ఎస్టి 4, బీసీ 4, జనరల్ 5, మైనారిటీ 3 సీట్లు ఉన్నాయని తెలిపారు. బాలుర గురుకులాలలో 5వ తరగతిలో ఎస్టి 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు, 6వ తరగతిలో ఎస్సి 9, ఎస్టి 5, జనరల్ 1, మైనారిటీ 6 సీట్లు, 7వ తరగతిలో ఎస్సి 5 సీట్లు, 8వ తరగతిలో ఎస్సి 8, బీసీ 8, జనరల్ 6, మైనారిటీ 8, 9వ తరగతి లో ఎస్సి 11, బీసీ 4, ఓసీ 7, మైనారిటీ 5 సీట్లు ఉన్నాయని తెలిపారు.

# మాదాసి కురువ సంఘం నారాయణపేట జిల్లా నూతన కార్యవర్గం

### అధ్యక్షులుగా బండి హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం తిప్పన్న

**అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16.**





మాదాసి కురువ సంఘం నారాయణపేట నియోజకవర్గం అధ్యక్షుడు బండి హనుమంతు అదేవిధంగా మక్తల్ తాలూకా అధ్యక్షుడు అంజప్ప గారు ప్రధాన కార్యదర్శి సిద్దు గారు. గౌరవ అధ్యక్షుడు చిన్న వెంకటప్ప ఉపాధ్యక్షుడు మాలె నర్సింలు ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కమిటీని ఫుల్ ఫీల్ ఏకగ్రీవంగా ఏర్పాటు చేయడం జరిగింది .జిల్లా అధ్యక్షుడు %ఎ ష్ట్ర% వెంకటన్న గారు. ప్రధాన కార్యదర్శి గడ్డం తిప్పన్న ఫల్ల ఉపాధ్యక్షుడు ఉట్కూర్ ఆశప్ప, గున్నపోల పెద్ద వెంకటప్ప, శరణప్ప మాగనూర్, కోశాధికారి చిత్తనూరు ఆశప్ప గౌరవ అధ్యక్షులు యాంకి రాములు, బంగి బసప్ప సింగారం ప్రచార కార్యదర్శి కున్సిరాములు, %ఎ% రమేష్ గారు. కార్యవర్గ సభ్యులు 1 ఓబులాపూర్ బాలప్ప 2 %+%.ఉషనప్ప తదితర సంఘ సభ్యులందరికీ జిల్లా మాదాసి కురువ సంఘం పూర్తి బాధ్యతలు తీసుకోవడం జరిగింది అందరి సమక్షంలోనే ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకోవడం జరిగింది ఇట్టి సభను విజయవంతం చేసినందుకు కమిటీ ఏర్పాటుకు సహకరించినటువంటి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు.

# పూర్తి నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్టోబర్ 16,అక్షర కలం ప్రతినిధి :**

గురువారం ఆమె శాలిగౌరారం మండలం, అడ్లూరు ,తుడిమిడి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా









అడ్లూరులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ఇప్పటివరకు ఎంత దాన్యం సేకరించారని? మిల్లులకు ఎంత మొత్తం పంపించారని? సౌకర్యాలు ఎలా ఉన్నాయని? కేంద్రం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సరైన తేమ రానందున మిల్లులకు ధాన్యం పంపలేదని నిర్వాహకులు కలెక్టర్ కు తెలుపగా, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తాలు, తరుగు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. మిల్లర్ల వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా రైతులు పాటించాలని ఆమె కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన 17% తేమ రాగానే కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేసి తక్షణమే మిల్లులకు పంపించాలని, నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు సైతం తక్షణమే వారి మిల్లులలో దించుకోవాలని ఆదేశించారు. తుడిమిడి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఇందుకుగాను ఎక్కువ తేమ లేకుండా , తాలు, తరుగు లేకుండా సరైన తేమ శాతంతో ఉన్న ధాన్యాన్ని కొనే విధంగా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాన్స్పోర్ట్ సమస్యలు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఇందుకుగాను ముందుగానే అవసరమైన లారీలు, గన్ని బ్యాగులు, ఇతర సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ధాన్యాన్ని శుభ్రపరచిన తర్వాత సరైన తేమ ఉందని నిర్ధారించుకున్న తర్వాత ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలని, లారీల కొరత రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని ప్రాథమిక



వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పీహెచ్ సి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, అవుట్ పేషెంట్ల వివరాలు, మందులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు . ఆ తర్వాత కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు .వంటగదిని, పరిసరాలను పరిశీలించిన అనంతరం విద్యార్థినిలతో ముచ్చటించారు. కంప్యూటర్ నేర్చుకుంటున్న విద్యార్థినిలతో ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పాఠశాలలో మరమ్మతుల అవసరం ఉందని పాఠశాల యాజమాన్యం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తర్వాత ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసం లో భాగంగా నిర్వహించిన సీమంతం కార్యక్రమానికి ఆమె హాజరై గర్భిణీ స్త్రీలకు సీమంతం కిట్లను అందజేశారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్ ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ ,ఎంపీడీవో, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో పనులను త్వరగా పూర్తి చేయాలి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16:**





విద్య వ్యవస్థ అభివృద్ధి చర్యలలో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి పరిశీలించారు. పనుల నిర్వహణలో నాణ్యమైన సిమెంట్, ఇసుకను వినియోగించాలని, పనులలో నాణ్యత పాటించాలని తెలిపారు. తెలంగాణ సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల, సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని చెన్నూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి పరిశీలించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా పాఠశాలలో చేపట్టిన విద్యుత్, మూత్రశాలలు, భోజనశాల ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ద్వారా నీటి ట్యాంకులు నిర్మించి త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో పనులను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. చెన్నూరు పట్టణంలోని భవిత కేంద్రాన్ని సందర్శించి ప్రత్యేక అవసరాలు గల పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ద్వారా ఇంకా మెరుగైన విద్యను అందించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ అక్టోబర్ 16 అక్షర కలం ప్రతినిధి:**

గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కేజీబీవీ లపై మండల ప్రత్యేక అధికారులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో అదనపు తరగతి గదులు, కాంపౌండ్ వాల్స్, టాయిలెట్లు, సంపుల నిర్మాణం తదితర పనులకై ఇటీవల మండల ప్రత్యేక అధికారుల ద్వారా నిర్వహించిన సర్వే ప్రకారం పనులు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు . కేజీబీవీ లలో అవసరమైన పనులు ,మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని, అయితే విద్య విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడకూడదని,కె జి బి వి ల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అన్నారు. అలాగే కేజీబీవీ అందిస్తున్న భోజనం నాణ్యతగా ఉండాలని అన్నారు. విద్య, వసతులు, భోజనం అంశాలను ఎస్ ఓ లు సవాల్ గా తీసుకోవాలని, ఆదనపు తరగతి గదుల ప్రారంభం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ,చిన్న చిన్న పనులు సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సమన్వయంతో పూర్తి చేసుకోవాలని,కెజిబివిలకు ఇచ్చే చిన్న



మొత్తం బడ్జెట్ నుండి చిన్న పనులకు వినియోగించుకోవాలని ఆదేశించారు. ఎం ఎస్ ఓ లు కేజీబీలలో గుర్తించిన అన్ని పనులకు మంజూరు ఇవ్వాలని, అలాగే మంజూరైన పనులన్నిటి పురోగతిని లోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సివిల్ పనులకు సంబంధించి పురోగతిని ఎప్పటికప్పుడు మండల ప్రత్యేక అధికారులకు తెలియజేయాలని కె జి బి వి ఎస్ ఓ లను ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు మండలాలు సందర్శించినప్పుడు ఎప్పటికప్పుడు పనులను తనిఖీ చేయాలని తెలిపారు. కాగా జిల్లాలో 27 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో సుమారు 1335 లక్షలతో కాంపౌండ్ వాల్స్ ,టాయిలెట్లు ,సంపులు, అదన తరగతుల వంటి నిర్మాణాలను చేపట్టేందుకు గుర్తించడం జరిగింది. వీటన్నిటిపై తక్షణమే అంచనాలను రూపొందించి పంపించినట్లయితే ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరుగుతుంది. అదనపు కలెక్టర్లు నారాయణ్ అమిత్, జె. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, డిఈఓ బిక్షపతి, మండలాల ప్రత్యేక అధికారులు, తదితరులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.



## చర్ల సి హెచ్ సి లో మొదలైన సిజేరియన్ ఆపరేషన్ల..జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్,



అక్షర కలం /భద్రాచలం

భద్రాద్రి జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో సైతం వైద్య సదుపాయాలు బలోపేతం అవుతున్నాయి. జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ప్రత్యేక దృష్టి డీసీ హెచ్ ఎస్ రవి బాబు చొరవ కలగలిపి జిల్లాలోని వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రులలో ఆశించిన స్థాయిలో సేవలు అందుతున్నాయి .జిల్లాలోని మారుమూల ప్రాంతమైన చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. గత కొన్నాళ్ళుగా ప్రాథమిక వైద్యానికే పరిమితమైనా వైద్య సదుపాయాలు నేడు స్పెషాలిటీ వైద్య సేవలను సైతం అందుబాటులోకి వచ్చింది.ఎం ఎల్ ఏ చొరవతో ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అదనపు ప్రోత్సాహాలు ప్రకటించి గర్భిణి స్త్రీల ఆరోగ్య రీత్యా ఒక ప్రసూతి వైద్యురాలు,ఒక పిల్లల వైద్య నిపుణుడు,ఒక మత్తు వైద్యుడు ని నియమించారు. ఈ నియామకంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు ప్రత్యేక చొరవ చూపి వైద్యులను పది రోజుల క్రితం నియమించారు. ఈ క్రమం లో నేడు చర్ల సి హెచ్ సి లో మొదటి సీజేరియన్ ఆపరేషన్ జరిగింది. చర్ల మండలం కొత్తూరు గ్రామం కి చెందిన తన్నీరు రాజేశ్వరి మొదటి కాన్పు కోసం రాగా సుఖప్రసవం కోసం ప్రయత్నం చేసి కాన్పు చేయలేని పరిస్థితిలో తల్లి బిడ్డ క్షేమం కోసం ఎమర్జెన్సీ ఆపరేషన్ చేసి పండంటి రెండు కేజీల మగ బిడ్డకి ఊపిరిపోశారు. గతం లో ప్రసూతి సేవల కోసం అరవై కిలోమీటర్ల దూరంలో భద్రాచలం వెళ్లే పరిస్థితులు ఉండేవి. కానీ ఏజెన్సీ లో ని చర్ల లో సైతం ప్రసూతి సేవలను అందుబాటులో తెచ్చిన ఎం ఎల్ ఏ తెల్లం వెంకట్రావు ,కలెక్టర్ జితేష్ పాటిల్,డి సి హెచ్ ఎస్ రవి బాబు లకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయి వర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు.ఆసుపత్రిలో అందుతున్న స్పెషాలిటీ సేవల పట్ల చర్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆపరేషన్ లో ప్రసూతి వైద్యురాలు శ్రావణి,పిల్లల వైద్యులు రవి కుమార్ ,మత్తు వైద్యుడు శివ రామ కృష్ణ , నర్సింగ్ ఆఫీసర్ ఝాన్సీ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బిసి సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బంద్ జయప్రదం చేయండి

- మందమర్రి పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్



మందమర్రి/ చెన్నూర్ అక్టోబర్16 అక్షర కలం ప్రతినిధి:-

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు హైకోర్టు స్టే నేపథ్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు మందమర్రి జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ కమిటీ అధ్యక్షుడు సకినాలశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, గౌరవ అధ్యక్షులు పోలు శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. ఉత్పత్తి, ఉత్పాదక అధిక సంఖ్యలో కులాలుగా ఉన్న బీసీలను ఎన్నో ఏళ్లుగా అణిచివేస్తూ, బీసీల హక్కులను కాలరాస్తు, రెడ్డి కుట్ర వల్ల 42 శాతం రిజర్వేషన్ కు హైకోర్టు స్టే ఇవ్వడం జరిగింది. అగ్రకులాల కుట్ర అని ఇకనైన మానుకుని ఇది బీసీల హక్కుల పోరాటమని ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ పిలుపుకు అన్ని కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, కార్మిక, కర్షక సంఘాలు, వ్యాపార సంఘాలు, విద్యాసంస్థలు, ఆటో యూనియన్ లు, మహిళా సంఘాలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, ముఖ్యంగా పట్టణంలోని అన్ని కుల సంఘాలు మద్దతు తెలుపుతూ నిరసన ర్యాలీ లో పాల్గొనాలని వారు కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య, ఉద్యోగ, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించినపుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ హక్కుల కోసం ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని, బీసీ హక్కుల కోసం అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు, ముఖ్య సలహాదారులు రాంసాని శేఖర్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాలరావు, ఉపాధ్యక్షులు దేవరపల్లి ప్రభాకర్, వై. రాజు, ఆర్గనైజ్ సెక్రెటరీ లు జమాల్ పూరి నర్సోజి, ఎగ్జిక్యూటింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, మునిశెట్టి సత్యనారాయణ, పోలు సంపత్, పోల్ కుమార్, నరసింహచారి, రాయబారపు వెంకన్న, సముద్రాల శ్రీనివాస్, తరిగొప్పుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను వేగవంతం చేయాలి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16:

జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మితమవుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళా సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయ సంఘాల సభ్యులకు రుణ సదుపాయాలు కల్పించి వ్యాపారాలు చేసి ఎదిగేందుకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా ఉద్యమాలు చేయాలి..... భద్రాచలం పుర ప్రముఖులు



అక్షర కలం/ భద్రాచలం

ఇసుక లారీల విధ్వంసంతో ద్వంసమైన జాతీయ రహదారి పునర్మానం కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో మరో ఉద్యమానికి సిపిఐఎం సిద్ధంగా ఉందని కలిసొచ్చే అన్ని పక్షాలను కలుపుకొని రహదారుల పునర్మించేంతవరకు నిరంతరాయ ఉద్యమాలను నిర్మించాలని, తాత్కాలికంగా ఆగిన ఇసుక లారీలను రోడ్లు బాగు చేయకుండా మళ్లీ అనుమతిస్తే సడక్ బంద్ నిర్వహిస్తామని సిపిఐఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.. గురువారం పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ ఆవరణలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఇప్పటివరకు వివిధ రాజకీయ పక్షాలు ఎవరికి వారుగా పలురూపాలలో ఉద్యమాలు నిర్వహించారని సిపిఐఎం ఆధ్వర్యంలో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండల కమిటీల నేతృత్వంలో రాస్తారోఖో లు, పాదయాత్రలు, నిర్వహించిన ప్పటికీ ఇటు అధికారులు గానీ అటు ప్రజాప్రతిథులు గాని స్పందించడం లేదని ఈ నేపథ్యంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో రహదారులు నిర్మాణానికి మరో ఉద్యమానికి సిపిఐఎం శ్రీకారం చుట్టిందని మచ్చ స్పష్టం చేశారు. కలిసొచ్చే అన్ని పక్షాలను కలుపుకొని ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పలు రూపాలలో ఉద్యమాలు నిర్వహించాలని కోరారు.

### ప్రజా ప్రతినిధులు మౌనం వీడాలి.....తెలుగుదేశం అధ్యక్షులు చిట్టిబాబు

గోదావరి నది నుండి లక్షల క్యూబిక్ల ఇసుకను తోడేస్తూ సొమ్ము చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు రోడ్డుల విద్వాశంపై మౌనం విడాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరు చిట్టిబాబు కోరారు. గతంలో ఎన్నడు లేని విధంగా భద్రాచలం వెంకటాపురం జాతీయ రహదారి పూర్తిగా ధ్వంసం అయిపోయిందని ఇప్పటికీ ప్రజాప్రతిని స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. సిపిఐ ఎం చేస్తున్న ఈ మంచి ప్రయత్నానికి తెలుగుదేశం పూర్తిగా మద్దతిస్తుందని అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి పోరాటంలో తెలుగుదేశం పార్టీ భాగస్వామి అవుతుందని చిట్టిబాబు స్పష్టం చేశారు.

### రహదారుల నిర్మాణం కొరకు ఎంతటి ఉద్యమానికి అయినా సిద్ధం.కెచ్చల కల్పన (మాస్ లైన్)

ద్వంసమైన రహదారుల నిర్మాణం కొరకు జరిగే పోరాటంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పూర్తిగా భాగస్వామ్యం అవుతుందని ఇసుక లారీలు నియంత్రణకు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని ఆ పార్టీ డివిజన్ నాయకురాలు కెచ్చల కల్పన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అధికలోడులతో తిరిగే లారీల వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. భద్రాచలం కేంద్రంగా జరిగే ఇసుక దందాను ప్రభుత్వ పెద్దలు ప్రోత్సహిస్తున్నారని ఇసుక రాకాసుల వెనక ఎవరున్నా భయపడేది లేదని అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రభుత్వం దిగివచ్చేంత వరకు ఉద్యమాలు చేయాలని కోరారు.

### భద్రాచలం నుండి వెంకటాపురం వెళ్లాలంటేనే నరకం కనిపిస్తుంది..ముర రమేష్ కొండరెడ్డిల సంఘం

గోదారమ్మ గోష పట్టించుకోకుండా ప్రభుత్వ ఖజానా నింపుకోవడం కోసం ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి విచ్చలవిడిగా ఇసుక ర్యాంపులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో జాతీయ రహదారి పూర్తిగా ధ్వంసం అయిపోయిందని భద్రాచలం నుండి వెంకటాపురానికి ప్రయాణించాలంటేనే నరకయాతన అనుభవించాల్సి వస్తుందని చర్ల,దుమ్ముగూడెం మండలాల నుండి అత్యవసర వైద్య నిమిత్తం భద్రాచలానికి రావాలంటే దారిలోనే ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుందని కొండరెడ్ల సంఘం డివిజన్ నాయకులు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నడుస్తున్న ఇసుక ర్యాంపులను నిలిపివేసేంతవరకు పోరాటాన్ని కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి పోరాటానికి కొండరెడ్ల సంఘం నుండి పూర్తిగా మద్దతిస్తామని ఆయన రౌండ్ టేబుల్ సమావేశానికి హామీ ఇచ్చారు.

### గతంలో ఎన్నడు లేని విధంగా ఇసుక దోపిడీ జరుగుతుంది.

గతంలో భద్రాచలం డివిజన్లో ఎన్నడూ లేని విధంగా ఇసుక దోపిడీ జరుగుతుందని ప్రముఖ సంఘ సేవకులు గాదే మాధవరెడ్డి ఆరోపించారు. గత రెండు సంవత్సరాల నుండి ఇదేచ్ఛగా జరుగుతున్న ఇసుక రవాణాతో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయిపోయాయని వీటిని పునమించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా రహదారుల పునర్ నిర్మాణం కోసం జరిగే ఈ ఉద్యమానికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని కోరారు. భద్రాచలం నియోజకవర్గం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దాన్ని రక్షించుకునేందుకు రాజకీయాలను పక్కనపెట్టి కలిసి రావాలని పికలిసి రావాలని గాదే మాధవరెడ్డి లుపునిచ్చారు. అనంతరం ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ న్యాయవాది పామరాజు తిరుమలరావు, ప్రముఖ వ్యాపారవేత్త మల్లికార్జునరావు, ముస్లిం మైనార్టీ సంఘం నాయకులు మున్నాఫ్, జిందా రిటైర్ పెన్షన్స్ నాయకులు బందు వెంకటేశ్వర్లు, నాగభూషణం కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పరిమి సోమశేఖర్, బీసీ ఐక్యవేదిక డివిజన్ నాయకులు నరసింహ చారి, భద్రాచలం సొసైటీ అధ్యక్షులు అభినేని శ్రీనివాస్,మహాజన సమితి నాయకులు జి సుధాకర్, తదితరులు మాట్లాడుతూ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని రహదారుల పునర్నిర్మాణం కోసం జరిగే ప్రతి పోరాటంలో కలిసొస్తామని హామీ ఇచ్చారు. ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఎనిమిది గంటల వరకు భద్రాచలం పట్టణంలోకి లారీలు తిరగకుండా నియంత్రించాలని అధికారులను కోరాలని సూచించారు. అనంతరం ద్వంశమైన ప్రధాన రహదారి పునర్నిర్మాణం కోసం జరిగే ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా భాగస్వాములు కావాలని రెండు టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రేపాకుల శ్రీనివాస్, గడ్డం స్వామి, యం.చంద్రయ్య రైతు సంఘం నాయకులు ఎలమంచిలి వంశీకృష్ణ,మచ్చ రామారావు, సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు నాయకులు ఎన్ నాగరాజు అజయ్ కుమార్, గిరిజన సంఘం నాయకులు సున్నం గంగా,కుంజా శ్రీనివాస్, ఐద్వా నాయకులు గౌతమి, పూర్ణిమ, జీవనజ్యోతి గిరి సంఘం నాయకులు కుంజా శ్రీనివాస్ కుంజా విజయ డివైఎఫ్ఐ నాయకులు, పి సంతోష్ కుమార్, దారిశెట్టి సతీష్ బాబు కెవిపిఎస్ నాయకులు కోరాడ శ్రీనివాస్, రాయల రాములు, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు..

# ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం, వార్డెన్ ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## ఐ టి డి ఎ, పి ఓ బి రాహుల్



అక్షర కలం/ భద్రాచలం

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు మంచి విద్యాబోధన తోపాటు వారికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి ఇప్పటినుండే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థినీ విద్యార్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యేలా సంబంధిత హెచ్ఎం వార్డెన్ ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖలో పనిచేసే హెచ్ఎం వార్డెన్ లతో పాఠశాలల పనితీరు మరియు పాఠశాలల్లో కల్పించవలసిన మౌలిక వసతుల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా పాఠశాలకు ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించుకోవాలని, మరమత్తులు చేసే ముందు మరమ్మత్తులు అయిన తర్వాత తప్పనిసరిగా ఫోటోలు తీసి తనకు పంపించాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనికిరాని పురాతన భవనాలు ఏమైనా ఉంటే వాటి వివరాలు సేకరించి తనకు సమర్పించాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశించారు. ప్రస్తుతం డైలీ వేజ్ వర్కర్లు సమ్మెలో ఉన్నందున ఈ నెల ఇరవై తేదీ వరకు వేచి చూసి ప్రతి పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్లను నియమించుకునే వెసులుబాటు కల్పిస్తానని, ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టిన వైరల్ ఫీవర్స్ మాత్రం అక్కడక్కడ ప్రభలుతున్నాయని అందుకు పిల్లల ఆరోగ్య విషయంలో మాత్రం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు అన్ని డిసిజనులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, అలాగే విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి పాఠశాలకు మెడికల్ కిట్లు సరఫరా చేసినందున ఇంతవరకు ఏఎన్ఎంలు కొన్నిచోట్ల ఆ మెడికల్ కిట్లను వినియోగించడం లేదని నా దృష్టికి వచ్చిందని, ప్రతి ఒక ఏఎన్ఎం ఆ మెడికల్ కిట్లను వినియోగించుకునేలా సంబంధిత హెచ్ఎం చూసుకోవాలని అన్నారు. ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా మెనూ పాటించి నాణ్యమైన భోజనం విద్యార్థిని విద్యార్థులకు అందించాలని, జిసిసి వారు సప్లై చేసే బియ్యం ఇతర సామాగ్రి నాసిరకంగా ఉంటే వెంటనే వాపస్ చేయాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ అవర్స్ తప్పనిసరిగా నిర్వహించాలని, సబ్జెక్టుల పరంగా విద్యార్థులు ఎవరైనా వెనకబడి ఉంటే ఇప్పటినుండే వారిపై దృష్టి సారించాలని, టీచర్లు తక్కువ ఉన్న పాఠశాలల్లో ఈ శనివారం వరకు టీచర్ల సర్దుబాటు తప్పనిసరిగా చేస్తామని అన్నారు.రెండు వందల ఇరవై రెండు జిపి స్కూల్స్ మరియు యాభై ఆశ్రమ పాఠశాలలో ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టినందున చాలా వరకు విద్యార్థిని, విద్యార్థులు బేసిక్స్ చాలా వరకు మెరుగుపడ్డట్టు గమనించానని, పిల్లలందరూ బేసిక్స్, చదవడం రాయడం వంటి వర్క్ బుక్ నిర్వహణ నవంబర్ నెల వరకు పూర్తిస్థాయిలో ఇంప్రూవ్మెంట్ కావాలని, డిసెంబర్ పదిహేను నాడు ప్రథమం ఎన్జీవో ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్ పూర్తిస్థాయిలో విద్యార్థులకు అవగాహన కావడానికి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఎస్ జి టి లకు ప్రత్యేకంగా శిక్షణ అందించాలని, ఇంగ్లీష్ తెలుగు గణితం సబ్జెక్టులలో తప్పనిసరిగా పిల్లలందరూ బేసిక్స్ నేర్చుకునేలా చూడాలని అన్నారు. అలాగే గత సంవత్సరం మన పాఠశాలల్లో ప్రవేశపెట్టిన కెరీర్ గైడెన్స్ పై నెలకు రెండుసార్లు తప్పనిసరిగా మీ పాఠశాలలో ప్రత్యేక తరగతులు తీసుకోవాలని, ప్రతి టీచర్ అయిదుగురు పిల్లలను ఎంచుకొని వారికి కెరీర్ గైడెన్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. మన పాఠశాలల్లో ప్రవేశపెట్టిన కెరియర్ గైడెన్స్ కార్యక్రమం విజయవంతం అవడంతో మన పాఠశాలలను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలోని ఏడు వందల పన్నెండు ప్రభుత్వ పాఠశాలల్లో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం అమలు చేయడానికి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. అలాగే మన పాఠశాలల్లో పిడి, పీఈటీలు విద్యార్థినీ విద్యార్థులకు వివిధ క్రీడలపై మంచి తర్ఫీదు ఇచ్చి మన గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు పథకాలు బాగా వస్తున్నందున గత సంవత్సరం కొన్ని పాఠశాలల్లో హ్యాండ్ బాల్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలు ప్రారంభించామని వాటికి కూడా సత్ఫలితాలు వస్తున్నాయని, ఇంకా ఏమైనా కొత్త క్రీడలు ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తనకు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డి ఎం జిసిసి సమ్మయ్య, ఏసీఎంఓ రమేష్, ఏటీడీవోలు చంద్రమోహన్, భారతీదేవి, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, జిసిసి మేనేజర్లు, డీఈలు, ఏఈలు, డిడి ట్రైబల్ వెల్ఫేర్, పిఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16:



విద్యారంగ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను మండల తహశీల్దార్ రాఘవేందర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డిలతో కలిసి సందర్శించి కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పాఠశాలలో బాలికల మూత్రశాలలు, విద్యుత్, లైటింగ్, పెయింటింగ్, గదులకు అవసరమైన మరమ్మత్తులు, ఇతర అవసరమైన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం నూతన మెనూ అమలు చేస్తూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ.



అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్,16.

మండల కేంద్రమైన ధన్వాడలోని మాడల్ పాఠశాలను గురువారం ఎంఈఓ గాయత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలకు సరఫరా అయిన మధ్యాహ్నం భోజనం బియ్యంను పరిశీలించారు. విద్యార్థులకు అందించే బియ్యం ఎప్పుడు కప్పుడు పరిశీలించి బాగాలేని బియ్యాన్ని రిటర్న్ పంపిస్తున్నామంటూ ఎంఈఓ చెప్పుకొచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట కార్మికులను ఎంఈఓ ఆదేశించారు.

# కామినేని హాస్పిటల్ సి.పి.ఆర్ ప్రక్రియ :





అక్షర కలం /ప్రతినిధి:

12వ బెటాలియన్ అన్నపర్తి నందు కమాండెంట్ శ్రీ కె వీరయ్య సార్ గారి ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్ వారు సి పి ఆర్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుంది. సార్ మాట్లాడుతూ ఇది ప్రతిఒక్కరూ సిపిఆ ర్ గురించి అందరూ తెలుసుకోవాలి ఈ రోజుల్లో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి గుండె జబ్బులూ వస్తూ ఉంటాయి. మానవుని శరీరంలో మెదడు అత్యంత సున్నితమైనది ఆక్సిజన్ అందకపోతే మెదడు పనిచేయదు త్వరగా చెడిపోతుంది అందువలన మెదడు ఆక్సిజన్తో కూడిన రక్తాన్ని వెంటనే అందించాలి అందుకే మనము వెంటనే( సిపిఆర్) ప్రారంభించాలి. మనము డ్యూటీలో ఉన్నప్పుడు మన తోటి ఉద్యోగి కానీ అక్కడ ఉన్న ప్రజలను కాపాడుతాము . అందుకే మనకు ఈ సి పి ఆర్ అవగాహన అవసరం ఎంతో ఉంది అని వారు చెప్పడం జరిగింది. ఇంకా ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండేంట్స్ శ్రీ సిహెచ్ అంజనేయరెడ్డి సార్ ,శ్రీ నర్సింగ్ వెంకన్న సార్ మరియు యూనిట్ హాస్పిటల్ డాక్టర్ శ్రీమతి షర్మిలా దేవి మరియు కామినేని హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్. కళ్యాణ్ చక్రవర్తి ,గోపాల్ రెడ్డి,అభిలాష్ సాయి,మల్లిక,సాయిస్పూరిత,మణికరణ్ రెడ్డి, సయ్యద్.అజ్మత్వ,వన్ ,లింగస్వామీ మరియు ఆర్ఐలు, ఆర్ ఎస్ ఐలు,బెటాలియన్ సిబ్బంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉండవచ్చు.. - సూపర్వైజర్ సువర్ణ

అక్షర కలం /ప్రతినిధి:

గర్భిణులు, బాలింతలతో పాటుగా అయిదేళ్ల లోపు చిన్నారులకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు అని, రక్తహీనతను దూరం చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దవచ్చని గుర్రంపోడు ఐసిడిఎస్ సూపర్వైజర్ సువర్ణ అన్నారు. పోషణ మాసం సందర్భంగా గురువారం గుర్రంపోడి మండలం మోసంగి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, గర్భిణీలకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న మానవ జీవన క్రమంలో ఆహారం పట్ల సమతుల్యత పాటించడంపై ఎవరికి తగిన అవగాహన లేకపోవడం వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులను లక్ష్యంగా చేసుకుని ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మంచి పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పోషణ మాసం కార్యక్రమం ద్వారా చక్కటి అవగాహన అందుతుందని, కాబోయే తల్లులు మంచి పోషకాహారం తీసుకుంటూ అనీమియా బారిన పడకుండా ఆహ్లాదకరమైన పరిస్థితులు కల్పించుకోవాలని చెప్పారు. గర్భిణీలు, పాలు ఇచ్చే తల్లులు, మహిళలు పూర్తి స్థాయిలో పోషకాలు అంటే ఆహారం తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టి రేపటి రాబోయే రోజుల్లో బావిభారత పౌరులు అవుతారని పేర్కొన్నారు. గర్భిణీలు నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధి నిరోదక శక్తి పెరుగడంతోపాటు



రక్తహీనత, శక్తి, మాంసకృతుల లోపం, అయోడిన్, విటమిన్, ఏ, బీ లోపాలకు గురి కారన్నారు. పౌష్టికాహారంలోపం వల్ల బరువు తక్కువగా ఉండటం, బలహీనంగా ఉండటం వంటి సమస్యలతోపాటు శ్వాస తీసుకోవడం, గుండె కదలికలు, బుద్ధి మాంద్యం, మృత జననాలు, పిల్లల మరణాలు, పురిటి మరణాలు సంబవిస్తాయని తెలిపారు. ఆరోగ్యానికి ఉపయోగపడే ఆకుకూరలు, కూరగాయాలు, పండ్లు, ధాన్యాలు, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడి వర్కర్, గర్భినీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో 2 వ స్థానంలో నల్గొండ జిల్లా

## ఏ జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి. గౌతమ్ .

## ఏ గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ కు ల్యాప్ టాప్ ,ప్రశంసా పత్రం బహుకరణ.



నల్లగొండ,అక్టోబర్ 16 అక్షర కలం ప్రతినిధి :



ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్, చెల్లింపులు, ఇండ్ల పురోగతిలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచింది. నల్గొండ జిల్లా రెండో స్థానంలో నిలిచినందుకుగాను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి. గౌతమ్ జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలిపారు .అంతేకాక బుధవారం హైదరాబ ాద్ లోని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో నల్గొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజక్టు డైరెక్టర్ రాజకుమార్ ను అభినందించడమే కాక, ల్యాప్ టాప్ ను, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కాగా, నల్గొండ జిల్లాకు ఇందిరమ్మండ్ల పథకం కింద మొత్తం 19625 గృహాలు కేటాయించగా, జిల్లా యంత్రాంగం 17247 గృహాలను మంజూరు చేసింది. ఇప్పటివరకు 13581 గృహాలు గ్రౌండ్ కాగా, వాటిలో 10116 గృహాలు వివిధ దశలలో ఉన్నాయి వీటిలో కొన్ని గృహాలు పూర్తయ్యాయి. ఒక్కసెప్టెంబర్ మాసంలోనే జిల్లాలో 5919 గృహాలు గ్రౌండ్ అయ్యాయి.అంతేకాక, సెప్టెంబర్ నెలలో జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు 80 కోట్ల రూపాయల చెల్లింపులను చేయడం జరిగింది.ఇందిరమ్మ ఇండ్ల పై రాష్ట్ర వ్యాప్త సమీక్ష సందర్బంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ అంశాలను పరిశీలించగా, నల్గొండ జిల్లా గ్రామీణ, పట్టణ ప్రాంత సర్వే ,ఇందిరమ్మ ఇండ్ల ఫిజికల్, ఫైనాన్షియల్ పురోగతి,ఎల్ 1,ఎల్2,ఎల్3 దరఖాస్తుల పరిశీలన, మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తదితర అన్ని రంగాలతో పాటు, చెల్లింపులలో కూడా నల్గొండ జిల్లా 2 వ స్థానంలో నిలిచింది. కాగా మొదటి స్థానంలో నారాయణపేట జిల్లా ఉంది.




ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నల్గొండ జిల్లా రెండో స్థానంలో నిలిచినందుకు గాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తన క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ ను శాలువాతో సన్మానించారు .ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు జిల్లా యంత్రాంగానికి, గృహ నిర్మాణ శాఖ పి డి కి శుభాకాంక్షలు తెలిపారు.

# గుండె పని చేయకుండా ఆగిపోయిన వ్యక్తులకు వైద్య సహాయం అందే వరకు ప్రాణాలు నిలపడానికి సి పి ఆర్ (కార్డియోపల్మనరి రీససిటేషన్ ) అత్యవసరం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





సూర్యాపేట అక్టోబర్ 16 అక్షర కలం ప్రతినిధి :

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో గురువారం కలెక్టరెట్ సిబ్బందికి సి పి ఆర్ పై అవగాహన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. గుండె పని చేయకుండా ఆగిపోయి శ్వాస తీసుకోకుండా స్పృహ కోల్పోయిన వ్యక్తులకు మాత్రమే సి పి ఆర్ విధానం ఉపయోగించాలని గుండె పోటు కు ఈ విధానము ఉపయోగించారాదని సూచించారు.ఇటీవల గుండె పనిచేయకుండా ఆగిపోవటం లాంటి సంఘటనలు పెరిగిపోతున్నాయని అలాంటి సమయంలో సి పి ఆర్ పై ప్రతి ఒక్కరు కనీస అవగాహన కల్గి ఉండాలని తద్వారా ఎవరైనా ప్రమాదం లో ఉంటే వెంటనే స్పందించి సి పి ఆర్ చేస్తే ప్రాణాలు కాపాడిన వారు అవుతారని తెలిపారు. సి పి ఆర్ చేసేటప్పుడు వ్యక్తి లను బట్టి ఛాతి పై ఒత్తిడి చేయాలని, ఎక్కువ ఒత్తిడి చేయకూడదని స్పష్టం చేశారు. తదుపరి వైద్యులు సృజన, శరణ్య సి పి ఆర్ ఎలా చేయాలో అందరికి అర్థం అయ్యేలా ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది, కలెక్టరెట్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం రూరల్: మండలంలోని ఆరెకోడు గ్రామానికి చెందిన అబ్బోజు నరేష్ కుమార్తె భావన ప్రియ ఓణీల అలంకరణ, కుమారుడు ఉదయ్ తరుణ్ పంచకట్టు వేడుక మారెమ్మ దేవస్థానం వద్ద గురువారం జరగగా..ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు మొగిలిచర్ల సైదులు, విప్లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పటాకుల వల్ల కలిగిన కంటి గాయాలకు ఉచిత కన్సల్టేషన్, శస్త్రచికిత్స

## 15 సంవత్సరాల లోపు పిల్లలకే అవకాశం

## ఈ నెల 16 నుండి 24వ తేదీ వరకు అందుబాటులో సేవా కార్యక్రమం

## వాసన్ ఐ కేర్ వైద్యులు ఎస్వీఎం శివరాం, కిషన్ అజ్మీరా, సృజన్ సీపా

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

దీపావళి పండుగ సందర్భంగా మనం కాల్చే పటాకుల వల్ల కలిగే కంటి గాయాలకు వాసన్ ఐ కేర్ ఆసుపత్రిలో ఉచితం కన్సల్టేషన్, శస్త్రచికిత్సలు నిర్వహించబడునని వైద్యులు ఎస్వీఎం శివరాం, కిషన్ అజ్మీరా, సృజన్ సీపా తెలిపారు. గురువారం సాయంత్రం ఖమ్మంలోని వాసన్ ఐ కేర్ ఆసుపత్రిలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 15 ఏండ్ల లోపు పిల్లలకే ఈ అవకాశముందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమం ఈ నెల 15 నుండి 24వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ఈ సేవలు వాసన్ ఐ కేర్ అన్ని బ్రాంచీలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రోగుల నుండి ఫార్మసీ, అనస్తీషియా, ఆప్టికల్ సేవలకి కేవలం ఖర్చు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. మిగతా వైద్య సేవలన్నీ ఉచితమేనన్నారు. తమ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ, ఈహెచ్ఎస్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. దీపావళి సందర్భంగా కంటి గాయాలు నివారించడానికి పలు సూచనలు




చేశారు. పటాకులు వెలిగించే సమయంలో రక్షణ కళ్లజోడులు (సేఫ్టీ గాగుల్స్) ధరించాలని, కనీసం 5–6 మీటర్ల దూరం పాటించాలని సూచించారు. పటాకులు వెలిగించే సమయంలో చేతిలో పట్టుకొని కాకుండా దీర్ఘ దూపదండతో (అగరబత్తి) వెలిగించాలని, పటాకులు తాకిన తరువాత చేతులు కడుక్కోకుండా కళ్లను తాకవద్దని సూచించారు. గాయం అయితే కళ్లను రుద్దవద్దు, కడగవద్దు, ఒత్తిడి చేయవద్దన్నారు. కంటిలో ఏదైనా వస్తువు ఇరుక్కుపోయినా తీయవద్దని, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. అత్యవసర సహాయానికి టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1800 571 2222 నెంబర్ను సంప్రదించాలన్నారు. దీపావళి రోజున కూడా అత్యవసర కంటి సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. భారతదేశంలో అగ్రగామిగా వాసన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ఆధునిక సాంకేతికతతో, అనుభవజ్ఞులైన నేత్ర వైద్యుల బృందంతో, ఉత్తమ కంటి చికిత్సలను అందిస్తోందన్నారు. సమాజానికి కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, నిరోధక సంరక్షణను ప్రోత్సహించడం, ప్రతి పండుగను సురక్షితంగా జరుపుకోవడాన్ని ప్రేరేపించడం తమ లక్ష్యమన్నారు. ‘ఈ దీపావళి మన కళ్లలో వెలుగులు నింపే పండుగ కావాలని, గాయాలు కాదు... ప్రతి చిన్నారి కళ్లలో వెలుగులు మెరుస్తూ ఉండేలా పండుగ జరుపుకుందామని అభిలాష వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మేనేజర్ బాల మణికంఠ, సిబ్బంది పాల్గొన్నారు.

# మునగాల ఎమ్మార్వో ఆఫీసులో సగం మంది అధికారులను సస్పెండ్ చేసిన కలెక్టర్

అక్షర కలం/ సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా అధికారులకు కలెక్టర్ బిగ్ షాక్ ఇచ్చారు. అధికారుల పనితీరును తెలుసుకునేందుకు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం మునగాల తహసీల్దార్ కార్యాలయాని కి ఆకస్మిక తనిఖీకి వెళ్లారు.ఉదయం 11 గంటలు దాటినా సగానికి పైగా రెవెన్యూ అధికారులు ఆఫీసుకు రాకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఆఫీసులో సిబ్బంది సమయపాలన పాటించరా అని తహసీల్దార్ను ప్రశ్నించారు. వెంటనే విధులకు గైర్హాజరు అయిన డిప్యూటీ తహసీల్దార్, ఎంపీఎస్ఓ, జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్లతో సహా మరికొంతమంది సిబ్బందిని సస్పెండ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే కార్యాలయ సిబ్బంది గైర్హాజరుపై వివరణ ఇవ్వాలని తహసీల్దార్ను కోరారు.కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.. సిబ్బంది హాజరు రిజిస్టర్ను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం



ఈ సంఘటన జిల్లా అధికారుల్లో గుబులు పుట్టిస్తోంది. ముఖ్యంగా ఇష్టానూసారంగా విధులకు హాజరవుతున్న అధికారుల వెన్నుల్లో వణుకు తెప్పిస్తోంది. ప్రస్తుతం మునగాల తహసీల్దార్ ఆఫీసులో సగానికి పైగా సిబ్బంది సస్పెండ్ కావడం సూర్యాపేట జిల్లాలో సంచలనంగా మారింది. మరోవైపు కలెక్టర్ చర్యలపై జిల్లా ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

అక్షరకలం APTELRNI No. 2009/27246

## వరి బోనస్ డబ్బులను రైతులకు వెంటనే చెల్లించాలి

– బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి.





**అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్, 16.**

ఆత్మకూర్ ప్రభుత్వ అతిథి గృహంకు 20 కుర్చీలను బహుకరించిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి , బీజేపీ మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని రైతుల సమస్యలపై మాట్లాడుతూ,గత యాసంగి సీజన్ లో రైతుల ద్వారా కొన్నటువంటి వరి ధాన్యం పైన ప్రభుత్వం ప్రకటించిన రూ.500/- బోనస్ ను ఇంత వరకు ఎందుకు చెల్లించలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.కౌలు రైతులకు ఇస్తామన్న రూ.12,000/- రూపాయలు ఎవ్వరికిచ్చారు,రూ.2,00,000/- రూపాయల రుణమాఫీ ఏమైందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.42./. బీసీ రిజర్వేషన్ల పేరు మీద హైకోర్టు ధర్మాసనం చేత మొట్టికాయలు తిన్న మీరు బీసీ ఎమ్మెల్యేని ముఖ్యమంత్రిని ఎందుకు చేయట్లేదని శ్రీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు.అనంతరం అమరచింత మండలం, నందిమళ్ళ గ్రామంలోని కాంగ్రెస్, పార్టీలకు చెందిన మాజీ ఉపసర్పంచ్ శ్రీ దామోదర్ రెడ్డి, మాజీ వార్డు మెంబెర్ నారాయణతో పాటు మరో 30 మంది నాయుకులు, కార్యకర్తలు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ మహబూనగర్ ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ అడుగుజాడల్లో నడవాలని,బీజేపీ మండల అధ్యక్షురాలు శ్రీమతి మంగ లావణ్య, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ మేర్వ రాజు చొరవతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్లు అంజి ముదిరాజ్, కుర్వ హరీష్, ప్రధాన కార్యదర్శులు మల్లారెడ్డి, ఎల్లన్న, వినోద్, సురేష్, ఉపాధ్యక్షులు భీమేష్, రవి, రాము మాజీ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, క్యామ భాస్కర్, తమ్మలి విజయ్, విజయ్ యాదవ్, మాజీ సర్పంచ్ మణివర్ధన్ రెడ్డి, మరియు బీజేపీ సీనియర్ నాయకులు నరాల నారాయణ, మంగలి వెంకటేష్, రేచింతల శ్రీనివాస్, మనోహర్ గౌడ్,భీం రెడ్డి,మంగ అంజి, ఆనంద్, క్యామ భరత్, అశోక్ నందా, పాల్గొన్నారు.

## పుట్టిన రోజున పేద మేడికో విద్యార్థికి లక్ష ఆర్థిక సహాయం .



**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 16.**

మక్తల్: పట్టణంలోని జూనియర్ కళాశాల్లో ఎకనామిక్స్ అధ్యాపకురాలుగా పనిచేస్తున్న డి.విజయలక్ష్మి తన పుట్టినరోజును పురస్కరించు కొని మెడికల్ కోర్స్ చదువుతున్న పేద విద్యార్థిని సుస్మితకు 50 వేల చెక్కును గురువారం ఆర్థిక సహాయంగా తండ్రికిఅందించారు. ప్రతి సంవత్సరం అధ్యాపకురాలు తన పుట్టిన రోజును పురస్కరించుకొని పేద విద్యార్థులకు ఆర్థిక సాయం పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పరీక్ష ఫీజులను చెల్లిస్తుంటాడు ఈ సహాయాని తోటి అధ్యాపకులు మక్తల్ పట్టణ ప్రజలు ఉదార తనానికి మెచ్చుకున్నారు.ఈకార్యక్రమంలో అడ్వకేట్ తిమ్మన్న ముదిరాజ్ పాల్గొన్నారు.

## విధులకు గైర్హాజరయ్యే, సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు.

**సూర్యాపేట, అక్టోబర్ 16 అక్షర కలం ప్రతినిధి :**

గురువారం అయన సూర్యాపేట జిల్లా, మునగాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ డి. సత్యనారాయణ, ఎంపీఎస్ ఓ సంపత్,జూనియర్ అసిస్టెంట్ సునీల్ గవాస్కర్ ,రికార్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ లు విధులకు రిపోర్ట్ చేయలేదు. కార్యాలయ సమయం ఉదయం 10.30 దాటినప్పటికీ సిబ్బంది విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ గైర్హాజరైన వారందరినీ విధులనుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.అంతే కాక ఈ అంశం పై తహసీల్దార్ సరితను వివరణ కోరారు. జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించగా, మొత్తం కార్యాలయంలో 18 మంది ఉద్యోగులకు గాను నలుగురు ఉపనియామకంపై ఇతర కార్యాలయాలలో పని చేస్తుండగా, ఇద్దరు ఆకస్మిక సెలవులపై ఉన్నారు. మరొక ఉద్యోగి సర్వే విధులకు వెళ్లారు.డిప్యూటీ తహసిల్దార్, ఎంపీ ఎస్ఓఎస్, రికార్డ్ అసిస్టెంట్లు విధులకు హాజరు కాలేదు.తక్కినవారు హాజరయ్యారు. సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరుకావాలని, ఒకవేళ విధులకు గైర్హాజరైనా ,ఆలస్యంగా వచ్చిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.



## జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్టోబర్ 16 అక్షర కలం ప్రతినిధి :**





గురువారం కోదాడ పట్టణం లోని బాలాజీ నగర్ లో కే ఆర్ ఆర్ జూనియర్ కళాశాల, జడ్పీ హెచ్ ఎస్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ లను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇంటర్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై మోటివేషన్ చేశారు.కే ఆర్ ఆర్ కళాశాలకు గొప్ప చరిత్ర ఉందని ఇంటర్ లో మంచి ఫలితాలు సాధిస్తున్నారని ఈ సంవత్సరం కుడా అలాగే కొనసాగించి మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు, అధ్యాపకులు కష్టపడాలని అన్నారు. జీవితంలో ముఖ్యమైన అంశాలకీ సంబంధించి జీవితంలో స్థిరపడిన పెద్దల సలహాలు తీసుకోని 5 సంవత్సరాల తర్వాత భవిష్యత్తులో ఎలా స్థిరపడితే బాగుంటుందో ఇంటర్లోనే నిర్ణయించుకొని దానికి తగ్గట్టుగా కార్యాచరణ మొదలు పెట్టాలని అలాగే ప్రతి ఒక్కరికి వేరువేరు లైఫ్ స్టైల్స్ ఉంటాయని దానికి తగట్టుగా ఆప్షన్స్ ఎంచుకోవాలని చెప్పారు. విద్యార్థుల సామర్థ్యంను బట్టి భవిష్యత్ ఉంటుంది కాబట్టి ఎంచుకున్న సబ్జెక్ట్ పై నాలెడ్జ్, స్కిల్స్, పర్సనాల్టీ పెంచుకోవటం ద్వారా లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు. సిబ్బంది హాజరు వివరాలు పరిశీలించి సమయపాలన పాటించాలని తఅన్నారు. టాయిలెట్స్ కావాలని అధ్యాపకులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా త్వరలో పనులు ప్రారంభించాలని డి ఈ రమేష్ ని ఆదేశించారు. తదుపరి జడ్పీ హెచ్ ఎస్ ని సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రలోని చిన్నారులతో ముచ్చటించారు. వారి పేర్లు అడిగి తెలుసుకున్నారు.పిల్లలు మంచిగా పాటలు పాడటంతో కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం కొరకు తయారు చేసిన అన్నం, కూరలను పరిశీలించి మెను ప్రకారం నాణ్యత పాటిస్తూ ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్య నారాయణ, తహసీల్దార్ వాజీద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి,అధ్యాపకులు పిచ్చిరెడ్డి, ఎం ఈ ఓ సలీం షరీఫ్,ప్రధాన ఉపాధ్యాయులు ఇందిరా, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు , ఆర్ ఐ రాజేష్ అధికారులు సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట హాజరయ్యారు.

## రిజర్వేషన్లు సామాజిక హక్కు

### అక్టోబర్ 18 బంద్ ను జయప్రదం చేయండి

### బి.సీ అడ్వకేట్ జే ఏసీ

**అక్షర కలం /ప్రతినిధి :**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపును అడ్డుకుంటున్న ఆధిపత్య శక్తులకు వ్యతిరేకంగా అక్టోబర్ 18 తెలంగాణ బంద్ ని జయప్రదం చేయాలని బీసీ న్యాయవాదుల జేఏసీ బాధ్యులు జెనిగల రాములు,గిరి లింగయ్య గౌడ్, విజ్ఞప్తి చేశారు. అట్టి బంద్ కు సంబంధించిన సంబంధించిన పోస్టర్ ను బి.సి అడ్వకేట్ జేఏసీ అధ్వర్యంలో గురువారం నల్లగొండ జిల్లా కోర్టు ఆవరణంలో ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం అంటేనే కుల పునాదుల మీద నిర్మితమైన వ్యవస్థ అన్నారు.కాబట్టి ఆ వైపుగా జనాభా దామాషా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణలో ఉద్యమం కొనసాగుతుందన్నారు.ఆయా వర్గాల జనాభా నిష్పత్తి ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం ఒక ప్రజాస్వామిక బద్ధమైన సూత్రమని,.రిజర్వేషన్ల లక్ష్యం సామాజిక వర్గాల మధ్య సమానత్వం సాధించడమే తప్ప సామాజిక వర్గాల లోపల అసమానత్వం సాధించడం కాదన్నారు.రిజర్వేషన్లకు సంబంధించి భారత రాజ్యాంగంలో నిర్ణితమైనటువంటి పరిమితి విధించలేదన్నారు.పలు సందర్భాలలో ఆయా రాష్ట్రాలలోని హైకోర్టులలో ను,కేంద్రంలోని సుప్రీం కోర్టు లో జరిగిన వాదనల ద్వారా గీసిన సరిహద్దు గీతలు ఉన్నాయని, ఆ గీతలను దాటి రిజర్వేషన్లను పెంచిన సందర్భాలు ఉన్నాయన్నారు.మొత్తంగా తెలంగాణ ప్రభుత్వం ఒక దృఢ సంకల్పంతో రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ వద్దకు పంపడం జరిగిందన్నారు. ఈ రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఏలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా ఏకపక్షంగా ఆమోదం తెలిపినాయన్నారు .తెలంగాణలోని బుద్ధి జీవులు విద్యావంతులు మేధావులు మొత్తంగా తెలంగాణ సమాజం స్వాగతించిందన్నారు.కాని జరగాల్సిన ప్రక్రియను జరగకుండా కొంతమంది వ్యక్తులు మరియు కొన్ని స్థాయిలలో కొన్ని శక్తులు అడ్డుపడుతున్నాయన్నారు .రిజర్వేషన్లు సమాన అవకాశాలకు మినహాయింపు కాదని సమాన అవకాశాలకు ఒక సాధనమని గతంలో సుప్రీంకోర్టు పేర్కొన్నదన్నారు. 42% బి.సీ రిజర్వేషన్ల పెంపు దిశగా వివిధ రూపాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి పెంచడానికి స్పష్టమైన కార్యాచరణతో ఉద్యమం కొనసాగుతుందనా న్రు.అందులో భాగంగా అక్టోబర్ 18న తెలంగాణ బంద్ కు వివిధ బీసీ సంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగిందన్నారు.కావునా ఈ బృహత్తమైన కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అక్టోబర్ 18 బంద్ కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించాల్సిందిగా ప్రతి ఒక్కరిని పేరు పేరున విజ్ఞప్తి చేస్తూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనగలరని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మల్లేపల్లి ఆదిరెడ్డి, జి.జవహ్రలాల్,నేతి రఘుపతి,ఎండి నజీరుద్దీన్, వేములకొండ సత్తయ్య, లింగంపల్లి సురేష్, జలేంధర్,పజ్జూరి స్వామి గౌడ్,పందుల సైదులు,ఇందిర,ఏ.ఐలయ్య,ముత్యాల నరసింహ, బి.శ్రీనయ్య,అఫ్రోజ్ ,వంశీ,ప్రేం సుందర్,కంచనపల్లి రవీందర్, శంకర్ బాబు,జోగు నగేష్,యాదగిరి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**హుజూర్నగర్, అక్టోబర్ 16 అక్షర కలం ప్రతినిధి:**



పట్టణంలోని పేర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఈ నెల 25 న నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించి ట్రాఫిక్ సమస్య లేకుండా అప్రోచ్ రోడ్లను నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ డీ ట్ (డి ఈ ఈ టి – డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ ), సింగరేణి వారి సహకారంతో 150 కంపెని లతో మెగా జాబ్ మేళా ను ఈ నెల 25 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తారని క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పదో తరగతి, ఇంటర్, డిగ్రీ,డిప్లమా,ఐటిఐ, ఇంజనీరింగ్,ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ లాంటి ప్రొఫెషనల్ కోర్సు పూర్తి చేసిన వారు అలాగే చివరి సంవత్సరం చదువుతున్న వారు కూడా అర్హులు కాబట్టి పెద్ద సంఖ్యలో యువత పాల్గొని ఉద్యోగాలు సాధించాలని ప్రతి ఒక్కరూ జాబ్ మేళా కు వచ్చేటప్పుడు ఐదు జిరాక్స్ ప్రతులతో హాజరవ్వాలని కోరారు. అంతకుముందు ఆర్డీఓ కార్యాలయంలో అధికారులతో జాబ్ మేళా ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించి జాబ్ మేళాకు హాజరయ్యే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు . హుజూర్నగర్ పట్టణం లోని రామ స్వామి గుట్ట వద్ద ఉన్న అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్ ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఏ టి సి లో విద్యార్థులకి నైపుణ్యాలు పెంపొదించి ఉపాధి కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రామ స్వామి గుట్ట వద్ద నిర్మాణం లో ఉన్న సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి ఇంటి నిర్మాణ పనులు, మౌళిక వసతులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమానికి ఆర్డీఓ శ్రీనివాసులు,హౌజింగ్ పిడి సిధార్థ, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి,డి ఈ జంగయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా తదితరులు కలెక్టర్ వెంట హాజరయ్యారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955